# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

సోమవారం | 05 ఫిబ్రవరి 2024 | పేజీలు 8


జనసేన నేత పవన్

# తిరుపతి నుంచి పోటీ?



**జనసేన పై వై సి పి గురి... చేసిన అభివృద్ధే గెలిపిస్తుందని అభినయ ధీమా**

**తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో**

రాష్ట్రంలోని ప్రధాన పార్టీల అధినేతలైన జగన్‌కు పులివెందుల నియోజకవర్గం ఫిక్స్ గా ఉంది. ఇక తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని వదిలిన చంద్రబాబు.. కుప్పంలో ఫిక్స్ యిపోయారు!అయితే జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మాత్రం సొంత నియోజకవర్గం అంటూ లేకుండా పోయింది. అయితే ఈసారి ఒక నియోజకవర్గాన్ని ఫిక్స్ చేసుకుని.. ఆ నియోజకవర్గంలో గెలిస్తే.. ఇక దాన్నే స్థిరంగా పెట్టుకోవాలని భావిస్తున్నారని తెలుస్తుంది. ఈ సమయంలో తిరుపతి పేరు కూడా తెరపైకి వచ్చింది. అవును%ా% గత ఎన్నికల్లో సొంత జిల్లా భీమవరం నుంచి, ఉత్తరాంధ్ర జిల్లా గాజువాక నుంచి పోటీచేసిన పవన్ కు రెండుచోట్లా పరాభవం తప్పలేదు. ఈ సమయంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీతో పొత్తు కారణంగా రెండూ నియోజకవర్గాల్లో పోటీచేసే అవకాశం లేదు. దీంతో కచ్చితంగా గెలిచే అవకాశం (సామాజిక సమీకరణల ఆధారంగా) ఉన్న నియోజకవర్గాలపై పవన్ దృష్టి సారించి, సర్వేలు చేసుకుంటున్నారని అంటున్నారు.

మిగతా 2


తల్లి లాంటి **కాంగ్రెస్‌పై విమర్శలా?** డిసిసి అధ్యక్షుడు భాస్కర్ — వివరాలు 2లో

అవగాహనతో క్యాన్సర్‌ను **తరిమి కొడదాం** హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎం.టి.క్రిష్ణబాబు — వివరాలు 2లో

ధార్మిక క్షేత్రంలో **దాపరికాలెందుకు...!** టీటీడీని ప్రశ్నించిన బిజెపి నాయకులు — వివరాలు 3లో

ఎమ్మెల్యే చెవిరెడ్డి **రూ. వేల కోట్లకు అధిపతి** చెవిరెడ్డి పై చంద్రగిరి టిడిపి జనసేన నేతల ఫైర్ — వివరాలు 4లో

హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు **పీఠాధిపతులు ఏకం కావాలి** — వివరాలు 8లో


## కాణిపాకం ఆలయంలో దళారులకు కళ్లెం

**ప్రధాన ఆలయంలో హారతి పళ్ళెంకు సిసి కెమెరాలతో బ్రేక్**

**ఆలయానికి పెరిగిన ఆదాయం**

**ఇరాల, మేజర్‌న్యూస్**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రధాన ఆలయంలో దళారులకు కళ్ళెం వేసి హారతి పళ్ళెం రద్దు చేయడానికి సి సి కెమెరాలు అమర్చడం ద్వారా బ్రేక్ పడడం చేత ఆలయ ఆదాయం భారీగా పెరుగిందని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు.గతంలో దళారులువ్యవస్థతో ఆలయ ఆదాయానికి గండి పడేది. హారతి పళ్ళెం ఉండటం చేత భక్తులు కానుకలను హారతి పళ్ళెంలో వేచే వారు, దీంతో లక్షలు రూపాయలు ఆలయ ఆదాయానికి గండి పడేఅవకాశంఉండేది అన్నారు. ఆలయ భద్రత దృష్ట్యా సి సి కెమెరాలు అమార్చడతో చేత హారతి పళ్ళెంకు బ్రేక్ పడి,దళారులు వ్యవస్థకు కళ్ళెం వేయడం చేత ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగిందని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు.

మిగతా 03



## శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం అభివృద్ధి లక్ష్యం

**ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**




శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌ద అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇప్పటివరకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సహకారంతో సూచనలతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు, అంజూరు తారక శ్రీనివాసులు అంజూరు చెంచయ్య, సరోజమ్మ లకు ఆరవ సంతానంగా జన్మించారు, ఎం కామ్ బీఈడీ ఉత్తీర్ణత సాధించారు,1989-90 సంవత్సరంలో శ్రీ కాళహస్తి ఎస్ వి ఏ డిగ్రీ కాలేజీలో విద్యార్థి సంఘం చైర్మన్ గా ఎన్నుకోబడ్డారు, 1992- 93 సంవత్సరంలో కావలి జవహర్ భారతి కాలేజీలో పీజీ సెంటర్ విద్యార్థి సంఘం ఎన్నికలలో చైర్మన్ గా ఎన్నుకోబడ్డారు, 1989 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులుగా పని చేశారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ చీఫ్ సెక్రటరీగా తొమ్మిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు పనిచేశారు, 2014 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైయస్ షర్మిల సమక్షంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు, 2022 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ఎన్నుకోబడ్డారు,

మిగతా 02



## గంజాయి అమ్మకాల్లో చంద్రగిరి ఫస్ట్...

రాష్ట్రంలో గంజాయి అమ్మకాల్లో చంద్రగిరి మొట్ట మొదటి స్థానంలో ఉందని, యువత పెడదారిలో పయని స్తున్నారని రాష్ట్ర ఓబిసి పురం కన్వీనర్ బడి సుధా యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మత్తు పదార్థాలు వాడకం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చంద్రగిరి పట్టణంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుంచి కొత్తపేట మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీలో ప్లే కార్డులతో నినాదాలు చేశారు.

**బడి సుధా యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ....**

**చంద్రగిరి, మేజర్ న్యూస్**

మిగతా 03



మరణించిన కాంగ్రెస్ కు షర్మిలతో

## దహన సంస్కారం మంత్రి పెద్దిరెడ్డి

రాష్ట్రంలో రాజకీయంగా ఎప్పుడో మరణించిన కాంగ్రెస్ పార్టీ కి దహన సంస్కారాలు చేయడానికే షర్మిల ను తీసుకువచ్చారని రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు

తిరుపతి, మేజర్‌న్యూస్ బ్యూరో

మిగతా 2



మొదటి పేజీ తరువాయి....

## పవన్ తిరుపతి నుంచి పోటీ?

ఈ సమయంలో పవన్.. తిరుపతిలో పోటీ గురించి కూడా ఆలోచిస్తున్నరని అంటున్నారు. ప్రజా రాజ్యం సమయంలో కూడా సొంత జిల్లాలోని పాలకొల్లు నుంచి చిరు పోటీచేసినా.. పక్కనపెట్టిన సంగతి తెలిసిందే. అదే సమయంలో తిరుపతి నుంచి మాత్రం చిరు గెలిచారు. దీంతో%ా% ఇదే సూత్రాన్ని ఫాలో అవ్వాలని పవన్ భావిస్తున్నారని అంటున్నారు.ఇందులో భాగ ంగా సొంత జిల్లా భీమవరంలో ప్రజలు తిరస్కరించినా.. ఈ సారి తిరుపతిని నమ్ముకుంటే బెటరనే ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. అందుకు ప్రధాన కారణం కేస్ట్ ఈక్వేషన్స్. తిరుపతిలో 2.91 లక్షల ఓటర్లు ఉండగా.. వారిలో బలిజ సామాజి కవర్గానికి చెందిన ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఈ ధైర్యమే పవన్ ను తిరుపతివైపు చూసేలా చేస్తుందని అంటున్నారు పరిశీలకులు.ఇక ఇక్కడ పవన్ పోటీచేస్తే ఆయనకు ప్రధాన ప్రత్యర్థిగా భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు భుమన అభినవ్ రెడ్డి ఉన్నారు. తన తండ్రి ఎమ్మెల్యే అయినప్పటికీ తిరుపతి నియోజకవర్గంలో అన్నీ తానై అన్నట్లుగా అభినవ్ రెడ్డి అల్లుకుపోతున్నారు. ఇప్పటికే కేడర్ ను పూర్తిగా తనవైపు తిప్పుకున్నట్లు చెబుతున్నారు. కేస్ట్ ఈక్వేషన్స్ ని దాటి తన గెలుపు కన్ ఫాంఅనే స్థాయిలో ఆయన నమ్మకంగా చెబుతున్నారు.ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే పవన్ తిరుపతిలో పోటీచేసి గెలిస్తే సరే కానీ తొలిసారి పోటీచేస్తున్న యువకుడు అభినవ్ రెడ్డి చేతిలో ఓడిపోతే ఆ తర్వాత జరిగే పరిణామలు ఎల ఉంటాయనేది తెలిసిన విషయమే. గట్టిగా చెప్పాలంటే అక్కడితో పవన్ పొలిటికల్ కెరీర్ ఆల్మోస్ట్ క్లోజ్ అనే కామెంట్లు వినిపించినా ఆశ్చర్యం లేదు. ఈ పరిస్థితుల్లో తిరుపతి విషయంలో పవన్ ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని అంటున్నారు.ఏది ఏమైనా అభ్యర్థుల ఎంపిక విషయంతో పాటు తాను పోటీ చేసే విషయంలోనూ పవన్ వీలైనంత తొందరగా క్లారిటీకి రాకుండా.. కేవలం కాపు సామాజిక వర్గ ఓట్లను మాత్రమే నమ్ముకుని ఓవర్ కాన్ఫిడెన్స్ తో రంగంలోకి దిగితే మాత్రం ఎదురుదెబ్బలు తప్పవనే కామె ంట్లు వినిపిస్తున్నాయి. పైగా టీడీపీతో జన సేన కలయిక అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ ఏర్పాటూ చేస్తామన్న బహిరంగ సభలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి!!

## మరణించిన కాంగ్రెస్ కు షర్మిలతో దహన సంస్కారం : మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో :**
ఆదివారం తిరుపతలో ఆయన అటవీశాఖ కొనుగోలు చేసిన చిత్తూరు సర్కిల్ కు సంబంధించిన 10 వాహనా లకు జెండా ఊపి ప్రారంబించారు.ఆ సందర్బంగా రామచంద్రా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ,అటవీ శాఖ మరింత మెరుగ్గా అటవీ సిబ్బంది పనిచేసేందుకు వాహనాలు అందిస్తున్నామని, ఎ ర్రచందనం ఉన్న ప్రాంతాల్లో,ఏనుగులు ఎక్కు వగా ఉన్న చిత్తూరు, శ్రీకాకుళం లాంటి ప్రాం తాల్లో కూడా వాహనాలుఅందిస్తున్నామని చెప్పారు. వాహనాలు అవశ్యకత తెలుపగానే కొనుగోలుకు అంగీకరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మీ డియా ప్రశ్నలకు జవాబిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇప్ప టికేచనిపోయిందని,కాంగ్రెస్ దహన సంస్కా రాలకోసమే షర్మిలను తీసుకొచ్చారని వ్యాఖ్యాని ంచారు షర్మిల, కెవిపి, రఘువీరా రెడ్డి, గిడుగు రుద్రరాజు కాంగ్రెస్ పాడే మోస్తున్నారని ,ఇంకెవ రైనా ఒకరు దొరికితే ఉట్టి పట్టుకునేందుకు బాగు ంటుందని అన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో అసంతృప్తి గురించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అసంతృప్తి సహజంగా ఉంటుందన్నారు.ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సరైన పనితీరు కనపరచని వారికి పార్టీ టికెట్ నిరాకరించిందని చెబుతూ వారు అసంతృప్తితో ఉండటం సాధారణమేనని , పార్టీ గెలిచే వారికే టికెట్ ఇవ్వాలని పార్టీదని అన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం అభివృద్ధి లక్ష్యం



అప్పటినుండి ఇప్పటివరకు దేవస్థానంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు,
కుంబాభిషేకాలు ...భక్త కన్నప్ప ఆలయం, కాలభైరవ ఆలయం, వీరభద్రుడు ఆలయం, అగస్త్యేశ్వర స్వామి ఆలయం, చక్రేశ్వర స్వామి ఆలయం, చల్లేశ్వర స్వామి ఆలయం, నీలకంఠేశ్వర స్వామి ఆలయం, కాశీ విశ్వనాథ స్వామి ఆలయం, కుమారస్వామి ఆలయం, కనకదుర్గమ్మ ఆలయం, ఊరందూరు నీలకంఠేశ్వర స్వామి ఆలయం ,దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం, మార్కండేయ తీర్థం, హరహర బై తీర్థం, స్వామి అమ్మ అమ్మవార్లు దేవాలయాల్లో కుంభాభిషేకలు నిర్వహించి భక్తులకు అందు బాటులోకి తేవడం జరిగింది, శ్రీ కాళహస్తి పట్టణం ప్రసన్న వరదరాజస్వామి దేవస్థానం శిధిలవ్యవస్థకు చేరుకోవడంతో దేవస్థానాన్ని పూర్తిగా తొలగించి ఏడు కోట్లు రూపాయలుతో పునర్నిర్మాణం జరుగుతున్నది, అదేవిధంగా కుమారస్వామి తిప్ప ఆలయాన్ని మూడు కోట్లు రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది, కనకదుర్గమ్మ ఆలయాన్ని రెండు కోట్లుతో అభివృద్ధి ఆధునీకరణ చేయడం జరిగింది, శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మలు దేవాలయాన్ని 50 లక్షలతో పునర్నిర్మాణం చేయడం జరిగింది,. హరహర తీర్థం స్వామి అమ్మవార్లు దేవాలయాన్ని 50 లక్షలు పునర్నిర్మాణం చేయడం జరిగింది, అర్ధనారీశ్వర స్వామి దేవాలయం మూడు కోట్లతో పున్నర్మానం చేయడం జరిగింది, కైలాస సదన్ 125 గదులను అన్ని హంగులతో నిర్మించి భక్తులు అందుబాటులో తేవడం జరిగింది, కైలాస సదన్ కోటి యాభై లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మించడం జరిగింది, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కైలాసగిరి కొండ చుట్టూ 21 కిలోమీటర్లు 18 కోట్లుతో సిమెంట్ రోడ్డు నిర్మించడం జరిగింది, శ్రీకాళహస్తి పట్టణం నాలుగు మాడవీధులలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ లైటింగ్ సిస్టంను రెండున్నర కోటి రూపాయలుతో పనులు జరుగుతున్నాయి, స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణ విడిది మండపాలు కోటి రూపాయలతో నిర్మాణం చేయడం జరిగింది, ధర్మరాజుల స్వామి గుడి ఆలయంలో 80 లక్షలుతో కాంప్లెక్స్ పనులు జరుగుతున్నాయి, శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపాన్ని 25 లక్షలతో ఆధునీకరణ పనులు జరుగుతున్నవి, శ్రీ కాళహస్తి దేవస్థానంలో భక్తులకు త్రాగునీరు కొరకు దివిస్ లేబరేటరీ వారితో చర్చించి కోటి రూపాయలు ఖర్చుతో 5 సెంటర్లులో జల ప్రసాదం కౌంటర్లు ప్రారంభించడం జరిగింది, అన్న ప్రసాదానికి సుమారు నాలుగు కోట్లు రూపాయలు డొనేషన్లు ఇప్పించడం జరిగింది, స్వామి అమ్మవార్లు అంబారీ వాహనాలు కోటి 30 లక్షలతో తయారు చేయడం జరిగింది, శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ అమ్మవారికి 25లక్షలతో ముత్యాల చీర తయారుచేసి ఇవ్వడం జరిగింది, చండి హెూమం, రుద్ర హెూమం మండపాలను 15 లక్షలుతో ఆధునీకరణ చేయడం జరిగింది, శని భగవానుడు, కాలభైరవుడు ఆలయాలను ఆధునీకరణ చేయడం జరిగింది, శ్రీకాళహస్తి పట్టణంలో నంది సర్కిల్ , భక్తకన్నప్ప, సర్కిల్ శివయ్య సర్కిళ్లును 30 లక్షలు తో నిర్మించడం జరిగింది. ఇంకా చాలా అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు.



## తల్లి లాంటి కాంగ్రెస్‌పై విమర్శలా?

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ శవాన్ని మోస్తున్న ఆ నలుగురు " అన్న మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలు అక్షేపణీయం అని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దిరెడ్డి లాంటి ఎంతో మందికి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని అయన గుర్తు చేసారు.కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి, పదవి కోసం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రమాద మరణాన్ని అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చింది మీరు కాదా? అని పోటుగారి భాస్కర్ గుర్తు చేసారు. పెద్దిరెడ్డి గారూ..మీరు కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి ఈ రోజు షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను జీర్ణించు కోలేకుండా మతి బ్రమించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. "తల్లి పాలు తాగి తల్లి రోమ్మే గుద్దే "సంస్కృతి మంచిది కాదని పోటుగారి భాస్కర్ హితవు పలికారు. పెద్దిరెడ్డి కాంగ్రెస్ పై చేసిన విమర్శలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. మీ పార్టీలో వున్న శాసనభ్యుల పనితీరుకు మీరే ఫెయిల్ మార్కులు వేసి మీ ఓటమిని మీరే అంగీకారిస్తున్నారే ఇక ఇతర పార్టీలపై విమర్శలెందుకు అని ఏద్దేవా చేసారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అదేవిధంగా మీరు కాంగ్రెస్ పార్టీకి చేసిన ద్రోహన్ని ప్రజలందరూ గమనిస్తూనేవున్నారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. షర్మిలరెడ్డి అడిగే సూటి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలాంటి విమర్శలా? ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని, విమర్శలు మానుకోండి. భేషరతుగా కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పండి అని పోటుగారి భాస్కర్ మంత్రి పెద్దిరెడ్డికి హితవు పలికారు.

## షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్**
వేద బ్యాడ్మింటన్ అకాడమీలో నాన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఆదివారం వేద బ్యాడ్మింటన్ అకాడమీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ శ్రీహరి, జెన్ అకాడమి కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, వసంతపల్లి హరిలు కలసి టాస్‌ను వేసి షటిల్ టోర్నమెంట్ ను ఆరంభించారు. ఈ టోర్నమెంటులో జిల్లా నలుమూలల నుంచి సుమారు 40 జట్లు పాల్గొని క్రిడల్లో పోటీపడ్డారు. క్రిడలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, క్రీడలతో మంచి భవిష్యత్తుకు తోడ్పాటు కలుగుతుందన్నారు. ప్రతి ఒకర క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. వేద బ్యాడ్మెంటన్ అకాడమి హరి నేర్చుకొంటున్న క్రీడాకారులను ప్రోత్సాహించడం కోసం, షటిల్ బ్యాడ్మెంటన్ అభివృద్ధి కోసం ఇలా టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
ప్రాథమిక స్థాయిలో గుర్తించి సమగ్ర వైద్య చికిత్స తీసుకుంటే క్యాన్సర్ నిర్మూలన సుసాధ్యమని, ఈ నేపథ్యంలో క్యాన్సర్ పట్ల ముందస్తు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, తద్వారా క్యాన్సర్ వ్యాధిని తరిమికొట్టొచ్చని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎం.టి. క్రిష్ణబాబు అన్నారు. స్విమ్స్ శ్రీబాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం స్విమ్స్ హాస్పిటల్లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంలో భాగంగా స్విమ్స్ శ్రీ పద్మావతి హాస్పిటల్ నుంచి వాల్మికి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎం.టి. క్రిష్ణ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొనగా జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మిషా, స్విమ్స్ డైరెక్టర్ డా? ఆర్.వి. కుమార్, శ్రీబయో ప్రత్యేకాధికారి డా. ఎం.జయచంద్రారెడ్డి, జిల్లా డి.ఎం. అండ్ హెచ్ ఓ. డా శ్రీహరి. స్విమ్స్ ఎం.బి.బి.ఎస్. నర్సింగ్ ఫిజియోథెరిఫి విద్యార్థులు సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎం.టి. క్రిష్ణబాబు మాట్లాడుతూ...క్యాన్సర్ ను పూర్తిగా నయం చేయడం కష్టం, ఎంత త్వరగా క్యాన్సర్ వుందని తెలుసుకోగలిగితే మంచి ఫలితాలు వుంటాయిన్నారు. క్యాన్సర్ పై ప్రజలలో అవగాహన కలుగజేయడం ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

# అవగాహనతో క్యాన్సర్‌ను తరిమి కొడదాం

### హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఎం.టి.క్రిష్ణబాబు

మంచి ఆహారం తీసుకోక పోవడం, దూమపానం, మధ్యపానం సేవించడం, శారీరక న్యాయమం చేయకపోవడం లాంటివి కూడా క్యాన్సర్ కు ప్రధాన కారణాలుగా చెపొచ్చన్నారు. మంచి జీవన శైలిని అలవర్చుకోవాల్సిన అవసరం వుందని, ప్రతి సంవత్సరం 30-60 సం?ల మధ్య వయస్సు వున్న వారు పీరియడికల్ గా చెక్ చేసుకోవాలని, ఆంధ్రప్రదేశ్లో సంవత్సరానికి సుమారు 60 వేల మంది క్యాన్సర్ బారిన ఎడి, సుమారు 30 వేల మంది చనిపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1,80 వేల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా 600 కోట్లు వెచ్చించి చికిత్స అందించారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంకాలజీ విభాగాలను ఏర్పాటు చేసి ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసిందని, దీని ద్వారా క్యాన్సర్ బారిన పడిన పేషంట్లకు చికిత్సలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్విమ్స్ నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ బస్సుల క్ష్వారా గామీణ ప్రాంతాలకు సైతం వెళ్లి స్క్రీనింగ్ చేసి క్యాన్సర్ పేషంట్ ను గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకొం టున్నామని తెలియజేశారు.
జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మి షా, మాట్లాడుతూ... క్యాన్సర్ ను ముందుగా గుర్తించడం ద్వారా చికిత్స చేసుకొనే వెసులు బాటు వుంటుందని, కొంత నుంది అవగాహన లేని కారణంగా వ్యాధి బారిన పడి మృతి చెందుతున్నారని, అందువలన హెల్త్ ప్రొవైడర్స్ ద్వారా అవగాహన కల్పించి స్క్రీనింగ్ చేసుకొనే విధంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. స్విమ్స్ ఉపకులపతి డా ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ... క్యాన్సర్ బారిన పడితే చనిపోవడం ఖాయమని అనే అపోహలు వున్నాయి, అయితే క్యాన్సర్ ని ముందుగానే గుర్తించడం ద్వారా లైఫ్ టైము పెంచుకోవచ్చునని తెలియజేశారు. క్యాన్సర్ చివరి దశలో వున్నప్పటికి పాలియేటివ్ కేర్ ద్వారా కొంత వరకు ఉపశమన చికిత్సను అందించి పేషంట్ సంతోషంగా జీవించేందుకు స్విమ్స్ ద్వారా వైద్యం అందిస్తున్నట్లు తెలియజేశారు. క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వ్యాస, పోస్టర్ కాంపెటేషన్లో విజేతలకు సర్టిఫికెట్స్‌ని ఎం.టి.క్రిష్ణబాబు విద్యార్థిలకు అందజేశారు.

**అంకాలజీ భవన నిర్మాణ పనుల పరిశీలన..**
శ్రీపద్మావతి మహిళ వైద్య కళాశాలలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆంకాలజీ భవన నిర్మాణాలను కృష్ణ బాబు పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే స్విమ్స్ హాస్పిటల్ పెరిటోనియల్ డయాలసిస్ యూనిట్‌ను పరిశీలించారు. డయాలసిస్ చేసుకుంటున్న చిన్న పిల్లలకు కావలసిన సౌకర్యాలను అందించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ మెడకల్ సూపరింటెండెంట్ డా రామ్, ఆర్.ఎం.ఓ డా. కోటి రెడ్డి, డిఎంఎంఓ డా శ్రీనివాస్, శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఉషాకళావత్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగా ధిపతి డా. నాగరాజు, నర్సింగ్ ప్రిన్సిపల్ డా. సుధారాణి, డిప్యూటి డైరెక్టర్ (నర్సింగ్) ప్రభావతి, ఎంఎస్ డబ్ల్యూ ప్రసాద్ బయో సిబ్బంది, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



మొదటి పేజీ తరువాయి....

గంజాయి అమ్మకాల్లో
## చంద్రగిరి ఫస్ట్....

ర్యాలీ జనసంద్రంగా మారింది. 10 వేల మందితో శ్రీ ఉగ్రప్రత్యంగిర ఆలయం నుంచి టవర్ క్లాక్ వరకు సాగిన ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గంజాయి వాడకాన్ని నిర్మూలించాలని నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ బడి సుధా యాదవ్ మీడియాతో మాట్లాడారు. దేశంలో గంజాయి వాడకాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుంటే, ఆంధ్రప్రదేశ్ లో గంజాయి అమ్మకాల్లో చంద్రగిరి ముందుందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గంజాయి వలన చంద్రగిరిలో యువత నాశనం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

. ఇటీవల ఓ కళాశాల ఎదురుగా దుకాణంలో కూడా గంజాయి అమ్ముతున్నట్లుగా పోలీసులకు ఫిర్యాదు అందినప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. గంజాయి అమ్మకాల గురించితరచూ పేపర్లు టీవీల్లో చూస్తూనే ఉన్నామని చెప్పారు. పాఠశాలలకు వెళ్లాల్సిన పిల్లలు కూడా గంజాయి విక్రయిస్తున్నారని వాపోయారు. నిజంగా ఇది బాధాకరమని తెలిపారు.ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడితే పోస్టర్లు, బ్యానర్లు రహిత నియోజకవర్గం అంటాడు.. నిజంగా ప్రజల పట్ల ప్రేమ ఉంటే గంజాయి రహిత నియోజకవర్గం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా ఒక్క కేసు అయినా నమోదు చేశారా , గంజాయి విక్రయాలు జరుగుతున్న పోలీసులు కేసులు నమోదు చేయలేదని విమర్శించారు. గంజాయి మత్తులో పట్టపగలు షాపుల్లో దూరి కొట్టడం, అడ్డువచ్చిన వారిని చితకబాదడం లాంటి ఘటనలు తరచుగా చంద్రగిరిలో జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు..చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుచానూరు కేంద్రంగా గంజాయి పల్లెల్లో కూడా విచ్చలవిడిగా అమ్ముతున్నారని పేర్కొన్నారు.ఇంతకు ముందు ప్యాకెట్ లో అమ్మేవారు.. ఇప్పుడు ఏకంగా గంజాయి సిగరెట్లు, గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నారని ఆయన చెప్పారు.విద్యార్థులు జీవితాలతో ఆడుకోవడం మంచింది కాదని, గంజాయి అమ్మకాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. పోలీస్ అధికారులు స్పందించి నియోజకవర్గంలో గంజాయి అమ్మకాలపై ప్రత్యేక దిష్టిచారించి నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఒంటరి ఏనుగు కలకలం

**శాంతిపురం మేజర్ న్యూస్**

శాంతిపురం మండల పరిధిలోని ఎస్ గొల్లపల్లి కోనేరుకుప్పం గ్రామ సమీపంలో ఏనుగుల గుంపు నుండి తప్పిపోయిన ఒంటరి ఏనుగు ఉన్నట్టు అందుకున్న సమాచారం మేరకు గ్రామ సమీపంలోని చెరువు ఫారెస్ట్ అధికారులు మరల దాన్ని అడవిలోకి పంపడానికి ప్రయత్నిస్తున్నారు. అందిన సమాచారం మేరకు ఒంటరి ఏనుగు మలుపు కుండా కుప్పం మార్గం ద్వారా ఇక్కడికి చేరి ఉంటుందని తెలిపారు. ఉదయం నుండి ఎస్ గొల్లపల్లి కోనేరుకుప్పం గ్రామ పరిసరాల్లోనే ఉన్నట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఒక కారును,ఒక పశువు పై దాడి చేసి గాయ పరిచిందని మరియు పలువురు వ్యక్తులపై దాడికి ప్రయత్నించిందని కావున చుట్టుపక్కల గ్రామస్తులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా ఏనుగును అరణ్యంలోకి పంపించేస్తామని లేదా పట్టుకుంటామని డిఆర్ఓ పుల్లయ్య వారి సిబ్బంది తెలిపారు.

# ధార్మిక క్షేత్రంలో దాపరికాలెందుకు...!

**టిటిడి ఖర్చు చేస్తున్న రూ.వందల కోట్ల పై శ్వేత పత్రం విడుదల చేయాలి**

**దార్మిక కేంద్రాన్ని రాజకీయ పునరావాసకేంద్రంగా మార్చకండి**

**టీటీడీని ప్రశ్నించిన బిజెపి నాయకులు**



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** తిరుమలలో జరుగుతున్న ధార్మిక సదస్సులలో తీసుకునే నిర్ణయాలను వెబ్సైట్లో పెట్టకుండా గుప్తంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి టీటీడీ ని ప్రశ్నించారు. ఆదివారం ఉదయం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీకి చెందిన వందల వేల కోట్ల రూపాయల ఆస్తులు పక్కదారి వెళ్తున్నాయని ఆరోపించారు. ధార్మిక సదస్సులో ధర్మాచార్యులు వీటిపై టీటీడీని ప్రశ్నించాలని ఆయన కోరారు. తిరుచానూరు హైవే రోడ్డులో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన భవన సముదాయాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం గా వినియోగించుకుంటున్నారని విమర్శించారు .అయితే ఈ భవనానికి నెలకి 21లక్షల రూపాయలు టీటీడీకి చెల్లిస్తామని కోర్టులో రాతపూర్వకంగా తెలిపినా ఇప్పటివరకు రెండు సంవత్సరాల గడుస్తున్నా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిం చలేదని నిలదీశారు. తిరుమలలో వేల సంవత్సరాలుగా ఉన్న ప్రాచీన కట్టడమైన పార్వేటి మండపాన్ని తొలగించడం పై ఆయన మండిపడ్డారు.తిరుమలలో ఓవైపు ధార్మిక సదస్సు జరుగుతున్నా , మరోవైపు రాజకీయ సదస్సు పాలక పార్టీ నిర్వహించడం పై ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే క్రిస్టియన్, ముస్లింమిషన్ ల నుండి ఒక రూపాయి తీసుకుని రాగలరా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో భాజపా నాయకులు అజయ్ కుమార్ ,వరప్రసాద్ డాక్టర్ శ్రీహరి రావు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలికిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శివం కళ్యాణ మండపం వద్ద రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. మర్యాదపూర్వకంగా కలిశారు,





### వాలంటరీ సేవలు అభినందనీయం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**

పట్టణ సమీపం వి శాలాక్షి కాలనీలో నివాసముంటున్న రమణ య్యకు అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో చి కిత్స పొందు తున్నారు. స్థానిక వాలంటర్ వెం కటేష్ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ను హాస్పి టల్ కి వెళ్లి అందించడంతో స్థానిక ప్రజలు కుటుంబ సభ్యులు హర్ష వ్యక్తం చేశా రు.

# వికలాంగ మెకానిక్‌కు ఆర్థిక సాయం



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** చిన్నగొట్టిగల్లు మండలం దిగువగుంట వారి పల్లికు చెందిన వికలాంగుడైన టూవీలర్స్ మెకానిక్ తిరుపతి జిల్లా టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ తరపనరూ.10 వేలు, అసోసియేషన్ భాకరాపేట ఇన్చార్జ్ ముకుబుల్లా, సభ్యుల తరపున మరో రూ.10వేలు మొత్తం 20 వేల రూపాయలను 2 వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి వికలాంగుడైన లక్ష్మీనారాయణ కుటుంబానికి ఆదివారంఅందజేశారు. రిపేరుకు వచ్చిన స్కూటర్ స్పేర్ పార్ట్స్ ను తీసుకొని వచ్చే తిరుగు ప్రయాణంలో యాక్సిడెంట్కు గురై లక్ష్మీనారాయణకు చెయ్యి బర్రె ఎముకలు విరిగాయి. దీంతో లక్ష్మీనారాయణ వికలాంగుడయ్యాడు. దీనిపై స్పందించిన ఆవుల మునిరెడ్డి అసోసియేషన్ తరపున రూ. 10వేలు, భాకరాపేట ఇన్చార్జి ముఖబుల్లా తరుపున మరో 10 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల ముని రెడ్డి మాట్లాడుతూ టూ వీలర్స్ మెకానిక్స్ ను వారి కుటుంబాన్నిఆర్థికంగా ఆదుకోవడమే అసోసియేషన్ ప్రధాన లక్ష్యం అన్నారు. రారున్న రోజుల్లో మెకానిక్స్ కు ప్రభుత్వం నుండి అనేక ఫలాలు పొందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా టూ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి తో పాటు సెక్రటరీ జలంధర్ ట్రెజరర్ గౌస్ బాషా జాయింట్ సెక్రెటరీ గురువాచారి కమిటీ ఇంచార్జ సోమశేఖర్ భాకరాపేట ఇన్చార్జ్ ముక్ ఉల్లా వాసు ధరణి పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి....

# కాణిపాకం ఆలయంలో దళారులకు కళ్ళెం

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాలు సూచనలు మేరకు దాతల సహకారం స్థానిక ఆలయ ఉభయదార్లు వంటి అందరి సహాయ సహకరాలతోనే ఆలయం అంచులు అంచులుగా అభివృద్ధి చెందిందని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు.

కాణిపాకంలో త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు...ప్రారంభో త్సవాలు, శంఖుస్థాపనలు కాణిపాకం దేవస్థానం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నిర్మాణం పనులు పూర్తి చేసి అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో ప్రారంభోత్సవాలు చేయడం, అలాగే మరి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేయును న్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు.

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు-పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి ఆశిషులు మేరకు రెండో విడత కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ పదవి- ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి లు ఆశిషులతో నే కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ పదవి రెండో విడత కూడా నియమించడం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి సేవ లో భక్తులకు సేవ చేయడం స్వామి వారి కృప అని వారికి కృతజ్ఞతలు తద్వారా ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి తెలిపారు.2024 ఎన్నికలలో 175కు 175 చీట్లు విజయం సాధించి మళ్ళీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని..కాణిపాకం ఆలయంలో ప్రత్యేక పూజలు: ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి?...2024 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరుగునునున్న ఎన్నికల్లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 175 కు 175 సీట్లు మెజార్టీతో విజయం సాధించి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ రెండో విడత ముఖ్యమంత్రి ప్రమాణం స్వీకారం చేసి ఆలయాలు మరెంత అభువృద్ది చేయాలని తద్వారా రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ప్రతినిత్యం కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయంలోరాష్ట్ర ముఖ్యమంత్రి పేరుతో ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహిస్తుంట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి తెలిపారు.

**వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కాణిపాకం నుంచి తిరుమలకు త్వరలో పాదయాత్ర....** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రి కావాలని త్వరలో కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయం నుంచి తిరుమల తిరుపతి శ్రీవారి సన్నిధి వరకు పాదయాత్ర చేయనున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి తెలిపారు.

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో నే దేవాలయాలు అభివృద్ధి...** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా పలు దేవస్థానాలు మరెంత అభివృద్ధి చెందినాయని రెండో విడత మళ్ళీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఆలయాలు మరెంత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రమాణాల స్వామికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులుకాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయంలో ప్రతి ఏడాది ఆలయ ఉత్సవ ఉభయదార్లు 21 రోజులు పాటు నిర్వహించే స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వినాయక చవితితో ప్రారంభం రోజున శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం అనువాయితిగా మారింది.అందులో భాగంగా గత ఐదు సంవత్సరాలుగా వినాయక చవితి రోజున స్వామివారికి ఆంద్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంధనం,అటవీ,పర్యావరణం సైన్స్, టెక్నాలజి భూగర్భ గనులు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు చేత పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.ఈసందర్భంగా ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ.మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు, వేదపండితులు,అర్చకులు,పూర్ణకుంభలతో మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా స్వాగ తం పలకడం జరిగింది.

**ఆలయాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేయడమే ఆలయ** ట్రస్టుబోర్డు ధ్యేయం. ..కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయాన్ని దాతల సహకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిలు సలహాలు సూచనలు మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ ఆమోదం ప్రకారం,ఆలయ అధికారులు, కాణిపాకం ఆలయ ఉత్సవ ఉభయదార్లు అభిప్రాయం ప్రకారం ఆలయ ఈవో ఎ. వెంకటే శు పర్యవేక్షణలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం అలయ ట్రస్టుబోర్డు ముఖ్య ఉద్దేశమని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే మనరాష్ట్రంలో నే కాకుండా తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా వంటి పొరుగు రాష్ట్రాలలో ఉన్న పారిశ్రామికవేత్తలతో తమకున్న పరిచాయలతో దాతల విరాళాలు ద్వారా మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఆలయాన్ని మహాదివ్య క్షేత్రంగా అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

**కాణిపాకంలో మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖా చీఫ్ ఇంజినీర్...**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఆలయం నందు జరుగు తున్న పలు అభి వృద్ధి కార్యక్రమాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా చీఫ్ ఇంజినీర్ ఎస్ .శ్రీనివాసులు శనివారం స్వయంగా పరిశీలించారు. అందులో 5కోట్లు రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన స్వామి వారి లడ్డుపోటు, నూతన క్యూకాంప్లెక్స్ ఏర్పాటుకు కేటా యించిన స్థలం, నూతన అన్నదానానికి ఆధునీకరణ చేస్తున్న పనులు, ఆర్టీసీ బస్టాండ్ నుంచి నాలయనికి వెళ్లే దారిలో శిల్పాలతో అన్వేటీ మండపాలతో పాటు నూతనంగా జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు ఇంజనీరింగ్ ఈ వెంకట నారాయణ, దేవస్థాన కాంట్రక్టర్ శ్రీధర్ రెడ్డిలు రాష్ట్ర దేవాదాయశాఖ చీఫ్ ఇంజినీర్‌కు వివరించడం జరిగింది.

# ఎమ్మెల్యే చెవిరెడ్డి రూ. వేల కోట్లకు అధిపతి

**- ఐదు పదవులతో రూ. ఐదు వేల కోట్లు సంపాదించారు ... చెవిరెడ్డి పై చంద్రగిరి టిడిపి జనసేన నేతల ఫైర్...- 2024 ఎన్నికల్లో పులివర్తి నానిని గెలిపించాలని విజ్ఞప్తి- చెవిరెడ్డి ఇచ్చే కానుకలను తీసుకొని సైకిల్ గుర్తుపై ఓటు వేయాలి : పులివర్తి నాని... ఏపీకి చంద్రబాబు చాలా అవసరం,..- అందులో నానిని ఎమ్మెల్యేగా గెలిపించాలి: సి ఆర్ రాజన్**



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రూ. వేల కోట్లకు అధిపతి అయ్యారని చంద్రగిరి టిడిపి జనసేన నేతలు పులివర్తి నాని సి ఆర్ రాజన్ దేవర మనోహర్ పలువురు నేతలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ సమీపంలోని రామా నాయుడు కళ్యాణమండపంలో ఆదివారం బీసీ జయహో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని టిడిపి జనసేన నేతలు కార్యకర్తలు మహిళా నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి టిడిపిచంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడారు. బీసీల రాజకీయ సామాజిక ఆర్థిక అభివృద్ధికి ఆనాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. తద్వారా రాష్ట్రంలోబీసీలకు న్యాయం జరిగిందన్నారు. అటు పెమ్మట మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో కూడా బీసీలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చారని తెలియజేశారు. అయితే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో బీసీలకు న్యాయం జరగలేదన్నారు. గత 25 సంవత్సరాలుగా బీసీలకు రిజర్వేషన్ లో 34 శాతం ఉంటే 10 శాతం తగ్గించడం బాధాకరమన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కుడి భుజంగా చెవిరెడ్డి ఉన్నారని ఐదు పదవులు తీసుకుని ఐదు వేల కోట్లకు రూపాయలకుఅధిపతి అయ్యారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో ఒక్కొక్క ఓటుకి 5వేల నుంచి పదివేల రూపాయలు ఇవ్వడంతో పాటు బంగారు ముక్కుపుడక ఫ్రిడ్జిలు గ్రైండర్లు మరెన్నో బహుమతులు ఇవ్వనున్నారని ఆ బహుమతులు అన్ని తీసుకొని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనం ఇసుక భూకబ్జాలలో కోట్లాది రూపాయలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సంపాదించుకున్నారని చెప్పారు. ఆయన సంపాదనలో ఒక శాతం నియోజకవర్గ ప్రజలకు ఖర్చు పెడుతున్నారని అంతేతప్ప 70% ఎక్కడ ఖర్చు పెట్టడం లేదని తెలియజేశారు. అంతేకాకుండా ఆయన హైదరాబాద్ వైజాగ్ తిరుపతి నగరాల్లో ప్లాట్లు భూములు కొన్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి కిడ్కో ద్వారా ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. కోవిడ్ సమయంలో నియోజకవర్గ ప్రజలకు పంపిణీ చేసిన మందులు ప్రస్తుతం బహుమానాలు ఇస్తున్న అన్ని రకాల పరికరాలు వస్తువులు అతని సొమ్ము కాదని ఆరోపించారు. అనంతరం తిరుచానూరు మాజీ సర్పంచ్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీసిఆర్ రాజన్ మాట్లాడుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధిని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా చెవిరెడ్డి ఎమ్మెల్యే కాకముందు తన పల్లి కుంట్ర పాకం ముల్లపూడి తదితర గ్రామాల్లో ని ట్రాక్టర్ల యజమానులు స్వర్ణముఖి నదిలోని ఇసుకను తీసుకొని వెళ్లి అమ్ముకొని బ్రతికే వారిని తెలిపారు. అయితే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయా గ్రామాల్లోని ట్రాక్టర్ల యజమానులను నదిలో ఇసుక తీసుకొని కోకుండా వారి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. దీంతో వారి ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని అంతేకాకుండా కొన్ని ట్రాక్టర్లను సీజ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని ఆయన వస్తే రాష్ట్ర అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పులివర్తి నానిని చంద్రగిరి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని చెప్పారు.అప్పుడే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతు ందన్నారు.జనసేన నేత దేవర మనోహర్ మాట్లాడుతూ జనసేన టిడిపి సంయుక్త ఆధ్వర్యంలో నానిని చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రెండు పర్యాయాలు చెవిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారని ఈ పర్యాయం నానిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీ జడ్పిటిసి పదవులను రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ బీసీ జయహో సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని టిడిపి జనసేన నేతలు కార్యకర్తలు మహిళా నేతలు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి..

**రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి .. పర్వీన్ తాజ్**



**ఎస్ఆర్పురం మేజర్న్యూస్.** రా కదలిరా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి పర్వీన్ తాజ్ అన్నారు ఆదివారం ఎస్ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్ఆర్ పురం మండల నాయకులు బూత్ కమిటీ అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు మండల నాయకులతో సమీక్ష సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పర్వీన్ తాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పర్వీన్ తాజ్ మాట్లాడుతూ 6తేదీ మంగళవారం గంగాధర్ నెల్లూరు మండలం రామానాయుడు పల్లి వద్ద రా కదలిరా అనే కార్యక్రమానికి టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సమావేశానికి విచ్చేస్తున్నారు కావున ప్రతి బూతులో రెండు వందల మందికి తగ్గకుండా టిడిపి కార్యకర్తలు , జనసేన కార్యకర్తలు,తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం . అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు బాలాజీ నాయుడు రాజశేఖర్ నాయుడు భాస్కర్ నాయుడు వాసు నాయుడు మండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డ హేమాద్రి యాదవ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం జనసేన ఉపాధ్యక్షుడు చందు, యూత్ అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి, ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, మండల యువత ప్రధాన కార్యదర్శి బాబు, దాము, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రా కదలి రా" కార్యక్రమం, చంద్రబాబు పర్యటన ను జయప్రదం చేయండి

**డాక్టర్ కలికిరి మురళిమోహన్**

**ఐరాల,(మేజర్ న్యూస్) :** గంగాధర నెల్లూరు మండలంలోఈనెల 6 వతేది మంగళవారం జరిగే "రా కదిలి రా"కార్యక్రమానికి పూతలపట్టు నియోజక వ ర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రథమ,ద్వితీయ,త్రితీయ శ్రేణి టిడిపి నాయకులు, కార్యకర్తకు,అభిమానులు హాజరై విజయవంతం చేయాలని పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ పిలుపునిచ్చారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన సంధర్భంగా ఆదివారం ఐరాల మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కాణిపాకంలోని సాయితేజా ఫంక్షన్ హాల్ డాక్టర్ కలికిరి మురళిమోహన్ సమావేశం అయ్యారు. నారా చంద్రబాబు నాయుడు రా కదలి రా కార్యక్రమంకు హాజరు కానున్న నేపథ్యంలో ఐరాల మండలంలో ప్రతి గ్రామం నుండి ప్రజలు "రా కదలి రా" కార్యక్రమంను విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు పర్యటన లో టిడిపి నాయకులు, కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలికిలి మురళిమోహన్ మండల నాయకులకు, కార్యకర్తలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా జన సమీకరణపై నాయకులతో చర్చించారు. టిడిపి నాయకులు సమన్వయంతో రా కదలి రా కార్యక్రమంకు హాజరు కావాలని, మండల స్థాయి నాయకుల నుండి గ్రామ స్థాయి నాయకుల వరకూ అందరికి సమాచారం అందిం చాలని తెలియజేశారు. పరిశీలకులు బొమ్మన శ్రీధర్,రా కదలి రా కార్యక్రమం పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి, ఐరాల మండల పార్టీ అధ్యక్షుడు గిరినాయుడు, కాణిపాకం మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, గ్రామ కమీటీ అధ్యక్షుడు సతీష,యూనిట్ ఇన్ చార్జీ బాబునాయుడు, తదితరులు పాల్గోన్నారు.

## తపస్య పాఠశాలలో "లర్నింగ్ ఉత్సవ్" ప్రారంభించిన ఐ.ఐ.టి డైరెక్టర్ కె.యన్ సత్యనారాయణ



**రేణిగుంట మేజర్ న్యూస్:** డాక్టర్ బషీర్స్ తపస్య పాఠశాల లో " లర్నింగ్ ఉత్సవ్ " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రేణిగుంట పట్టణంలోని ఆదివారము తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐ.ఐ.టి తిరుపతి డైరెక్టర్ కె.యన్ సత్యనారాయణ విచ్చేసి, అయన చేతుల మీదుగా ఈ లర్నింగ్ ఉత్సవ్ను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేపట్టిన ప్రదర్శించిన ప్రయోగాత్మక పరికరాలను పరిశీలించి, అభినందించారు. విద్యార్థులు భవిష్యత్ భారత దేశానికి ఉపయోగపడేలా తయారు కావాలని, అందురు అనేక భాషలు నేర్చుకోవాలని అయన సూచించారు. అనంతరం తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ మాట్లాడుతూ 500 విద్యార్థులు 250 ప్రాజెక్టులను ప్రదర్శన లో ఉంచడం విశేషమని తెలిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తపస్య డైరెక్టర్ కె అనూష అభినందనలు తెలియజేశారు.

**తపస్య పాఠశాలలో "లర్నింగ్ ఉత్సవ్ః మట్టి పై విద్యార్థుల వివరించండిః.**రేణిగుంట మేజర్ న్యూస్: డాక్టర్ బషీర్స్ తపస్య పాఠశాల లో " లర్నింగ్ ఉత్సవ్ " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రేణిగుంట పట్టణంలోని ఆదివారము తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐ.ఐ.టి తిరుపతి డైరెక్టర్ కె.యన్ సత్యనారాయణ విచ్చేసి, అయన చేతుల మీదుగా ఈ లర్నింగ్ ఉత్సవ్ ను ప్రారంభించారు. అనంతరం రెండో తరగతి విద్యార్థులు మట్టి పై వివరించండి వీక్షకులకు వివరిస్తూ మట్టికి చాల ప్రాముఖ్యత ఉందని పురాతన కాలంలో మట్టి పాత్రలు మట్టి కుండలు తయారుచేసి వాటిని ఉపయోగించుకునే వారు అని ప్రస్తుత ఆధునిక యుగంలో రసాయనలతో ఏర్పడినటువంటి వాటిని ప్రజలు ఉపయోగిస్తున్నారని దీని ద్వారా మట్టిలో, నీటిలో కాలుష్యం పెరుగుతుందని కనుక ఇకనైనా ప్రతి ఒక్కరూ కాలుష్యం చేయకుండా మట్టి పాత్రని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రసంగం అనంతరం తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ మాట్లాడుతూ 500 విద్యార్థులు 250 ప్రాజెక్టులను ప్రదర్శన లో ఉంచడం విశేషమని తెలిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తపస్య డైరెక్టర్ కె అనూష అభినందనలు తెలియజేశారు.

## రెంకలేసి పెరుగులు తీసిన కోడెగిత్తలు



**శాంతిపురం మేజర్ న్యూస్:**మండల పరిధిలోని రాళ్ళబూదుగురూ గ్రామం లో ఆదివారం గొప్ప పశువుల పండగ ను నిర్వహిం చారు. గ్రామస్తులు యువత ఈ పశువుల పశువుల పండుగను అట్టహాసంగా జరిపారు. భారీ సంఖ్యలో పండుగ లో పాల్గొన్న కోడిగిత్తలకు పంచలు మరియు టవల్ లను గ్రామ యువత నిర్వాహకులు బహుకరించారు. యువకులు కోడెగిత్తలను హల్లు దగ్గర వేచి ఆ కోడెగిత్తను వచ్చేటప్పుడు పట్టుకోవడానికి ప్రయత్నిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తిరుపతిలో సందడి చేసిన అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస "అంబాజీ పేట మ్యారేజ్ మ్యారేజ్ బ్యాం డ్ చిత్రం పట్ల ప్రేక్షకుల చూపుతున్న ఆదరణ మరువలేనిదని ఆ చిత్రం యూనిట్ తెలిపారు. అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ చిత్రం ప్రమోషన్లో భాగంగా తిరుపతికి విచ్చేసిన ఆ చి త్రం హీరో సుహాస్, హీరోయిన్ శివాణి, దర్శకుడు దుశ్యాంత్, నిర్మాత ధీరజ్ అదివారం రాత్రి ప్రతాప్ థియేటర్ కు విచ్చేశారు. ఈ సందరగా గ్రూప్ థియేటర్ అధినేత, మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి, సీడెడ్ డిస్ట్రిబ్యూటర్ కనకదుర్గ ఫిలిమ్స్ అధినేత యతేంద్రరెడ్డి, సతీష్, చెన్నుపాటి కృష్ణ పుష్పగుచ్చాలతో మనంగా స్వాగతం పలికారు. అనంతరం చిత్రం యూనిట్ ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని తిలకిస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ చిత్రాన్ని కుటుంబ సమేతంగా తిలకించేలా అన్ని హంగులతో రూపొందించడం జరిగిందన్నారు. ఈనెల 2వ తేదీన విడుదలైన ఈ చిత్రం అన్ని ప్రాంతాల్లో విశేష ప్రేక్షక ఆదరణతో విజయవంతంగా ప్రదర్శించబడడం ఎంతో సంతోషకమన్నారు. ప్రేక్షకులను చూపుతున్న ఆదరణ తమలో మరింత ఉత్సాహాన్ని నింపిందని, ఇదే జోష్తో మరిన్ని అద్భుత చిత్రాలను అందించే దశగా ముందుకు సాగుతాయని తెలిపారు.










కాణిపాకంలో ప్రధాన ఆలయం, కాణిపాకం ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుతో పాటు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ.వెంకటేశులు, కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్‌గా రెండో విడత నియమతులైన ఎ. మోహన్ రెడ్డికి గజ మాలతో సన్మానం చేస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే ఎం.ఎస్ బాబు, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని చిత్తూరు నందు మర్యాదపూర్వకంగా కలసిన కాణిపాకం ట్రస్టుబోర్డు ఛైర్మెన్, ఆలయ ఈవో , మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సత్కారం, ఎంపీ మిథున్‌రెడ్డితో కాణిపాకం ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

# కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయం రూ.వందకోట్లతో అభివృద్ధి

## - మాస్టర్ ప్లాన్‌తో మహాదివ్య క్షేత్రంగా ఆలయ అభివృద్ధి
## - ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ ఎ. మోహన్ రెడ్డి, ఈవో ఎ. వెంకటేశు

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి అలయాన్ని దాతల సహకారంతో సుమారు 100 కోట్లు రూపాయలు వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధనం,అటవీ,పర్యావరణం సైన్స్, టెక్నలజ్గనులు,భూగర్భ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిలు సలహాలు సూచనలు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ ఆమోదం మేరకు పూతలపట్టు ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు పర్యవేక్షణలో వివిధ రకాల అభివృద్ధి పనులతో మహాదివ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ.వెంకటేశులు తెలిపారు. కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ అభివృద్ధి కార్యక్రమలో భాగంగా ప్రధాన ఆలయాన్ని యు ఎస్ ఎ కి చెందిన గాయాత్రి, ఐకా రవి,బోస్టన్ మాసి చూసెట్స్, జానికి, గుత్తి కొండ సురేష్ ఫ్లోరిడా యుఎస్ఎ అనే దాతల సహకారంతో 9.6 కోట్ల రూపాయల వ్యయంతో పునః నిర్మాణచేసి కుంభాభిషేకం జరిగిన సంగతి విదితమే. 5 కోట్ల రూపాయి వ్యయంతో నూతన స్వామి వారి లడ్డుపోటు,పడితరం స్టారు నిర్మాణం పనులు పూర్తి కావస్తోంది. 6 కోట్ల రూపాయల వ్యయంతో 100 అడుగులు, భక్తులకు స్వాగతం పలికే ఆర్చీ గేట్ నిర్మాణం పనులు పూర్తి కావస్తోంది. అలాగే 24 కోట్ల రూపాయల వ్యయంతో నూతన క్యూ కాంప్లెక్స్ భవనం నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కా నున్నాయి. 16 కోట్ల రూపాయలు వ్యయంతో నూతన బస్టాండ్,షాపింగ్ కాంప్లెక్స్ వంటి అభివృద్ధి నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. అదేవిధంగా 12,12 కోట్ల వ్యయంతో వినాయక సధన్ వసతి గృహంపై అదనపు రెండు, మూడు, అంతస్తులు నిర్మాణం పనులు పూర్తి కావ స్తోంది. అలాగే తెలంగాణా రాష్ట్రానికి చెందిన రాధిక, అల్తూరు మహేష్ కుమార్ రెడ్డి అనే దాత సహకారం తో 1 కోటి రూపాయల వ్యయంతో నూతన అద్దాల మండపం నిర్మించడం జరిగిందని వారు తెలిపా రు. దాతల సహకారం తో కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని అందరి సహకా రంతో అంచులు అంచలుగా అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటే శు లు తెలిపారు. అదేవిదంగా కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సందర్శనార్థం ప్రతి నిత్యం మనరాష్ట్రం నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహా రాష్ట్ర, తెలంగాణ వంటి పొరుగురాష్ట్రాల నుంచి తరలి వచ్చే భక్తులుకు దాహం తీర్చే సౌకర్యార్థం యుఎస్ఎకి చెందిన పద్మావతి, ఉమా శంఖర్ అనే దాతలు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి జల ప్రసాదం అనే తాగునీరు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు.




కాణిపాకం ఆలయ ఛైర్మన్ అగరం మోహన్‌రెడ్డి, ఈవో ఎ వెంకటేశు



# చంద్రబాబు కోసం కలిసికట్టుగా పని చేద్దాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** 2024లో టిడిపి అధినేత చంద్రబాబుకు కుప్పంలో లక్ష మెజార్టీ లక్షంగా యువత కలిసికట్టుగా పనిచేయాలని బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులు పేర్కొన్నారు. బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో పంచాయతీల వారీగా తెలుగు యువత సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు సామగుట్టపల్లిలో తెలుగు యువత సమావేశాన్ని నిర్వహించారు. టిడిపిలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తారని, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు ఐక్యమత్యంతో పని చేయాలని బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులు పేర్కొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి ఏర్పేడు మండలం సిద్ధం

## - శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే బియ్యపు మసూదన్ రెడ్డిని గత 2019 మెజార్టీ కన్నా 2024 లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని కంటాపదంగా చెప్పిన ఏర్పేడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.రేపటినుండి ఎమ్మెల్యే కుమార్తె బియ్యపు శ్రీ పవిత్ర రెడ్డి ఏర్పేడు మండలంలో ఎన్నికల ప్రచారం మొదలుపెట్టనున్న సందర్భంగా నేడు శంఖారావం పూరించిన ఎమ్మెల్యే శ్రీకాళహస్తి పట్టణం, ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పెడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను ఓడిపోయినప్పుడు నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చిన మండలం ఏర్పేడు మండలం అని అలాగే 2019 ఎన్నికల్లో కూడా అదే మెజారిటీని ఇచ్చి నన్ను ఆశీర్వదించేనారని దానికి కారకులైన మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆజన్మాంతం రుణపడి ఉంటానని తెలిపారు. 2024 ఎన్నికలకు అందరం సిద్ధంగా ఉండాలని ప్రత్యర్థులందరూ లేనిపోని అబద్ధాలు ప్రజలకు చేరువేసే దాంట్లో సంసిద్ధంగా ఉన్నారని వాటిని తిప్పికొడుతూ జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రజలకు వాటిని వివరిస్తూ మన ప్రభుత్వం వస్తే గాని పేదవారు సుఖసంతోషాలతో ఉండరని వారికి తెలియజేయాలని కోరారు. శ్రీకాళహస్తిలో రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా తాను ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని గడిచిన నాలుగు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు కరోనా పోను మిత రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అలాగే సేవా కార్యక్రమాల్లో కూడా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో శ్రీకాళహస్తి ఉందని తెలిపారు. కార్యకర్తలు ఎవరు వచ్చి ఏ కష్టమని చెప్పినా కూడా వారికి వెంటనే సహాయం చేస్తున్నామని తెలిపారు. అలాగే జగనన్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని చంద్రబాబు నాయుడు లేనిపోని అబద్ధాలు చెబుతూ లెక్కలేనని హామీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడని వాటిని మన నాయకులు సోషల్ మీడియా ద్వారా తిప్పి కొట్టాలని తెలిపారు అలాగే రేపటినుండి నా బిడ్డ పవిత్రమ్మ ఏర్పేడు మండలంలో ఎన్నికల ప్రచారం మొదలు పెడుతున్నారని మీ అందరి ఆశీర్వాదాలు మా కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని మీ అందరికీ సేవ చేయడానికి మేమున్నామని తెలిపారు.



# పాత గుంటలో జోరుగా జల్లికట్టు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పాత గుంట, సింగపూర్ ఇండ్లు గ్రామాల్లో జల్లికట్టు ఆదివారంజోరుగా కొనసాగింది. జల్లికట్టు యువకుల్లో హుషారును రేకెత్తించింది. జల్లికట్టులో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో యువకులు తరలివచ్చారు. కోడెగిత్తలను జల్లికట్టులో పాల్గొనడానికి మండలంలోని చుట్టుపక్కల ప్రాంతాల నుండి యజమానులు తమ పశువులను అక్కడికి తీసుకువచ్చారు. వాటిని అందంగా తయారుచేసి వాటి కొమ్ములకు చెక్క పలకలను బహుమతులుగా కట్టారు. కోడె గిత్తలను నిలువరించడానికి యువకులు పోటీలు పడ్డారు. కొన్ని గిత్తల పరుగుల తాకిడికి యువకులు కిందపడి స్వల్పంగా గాయపడ్డారు. కొన్ని పశువులు యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. బహుమతులను దక్కించుకున్న యువకులు కేరింతలు కొడుతూ వెను తిరిగారు. జల్లికట్టుతో ఆ గ్రామాల్లో జనంతో నిండిపోయాయి.





# చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జాషువా తెలిపారు. కృష్ణ జిల్లా నందు ఎస్పీగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో చిత్తూరు జిల్లా ఎస్పీగా జాషువా బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2012వ సంవ త్సరంలో చిత్తూరు జిల్లాలోని పలమనేరు నందు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించడం జరిగిందని, 12 సంవత్సరాల తరువాత మరల జిల్లాలో ఎస్పీ బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా నందు గల పోలీసు అధికారులు సిబ్బంది తో సమన్వయం చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణ చేయడం జరుగుతుందన్నారు.



చిత్తూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జాషువా

# బొజ్జల కుటుంబాన్ని ఆదరించండి

**- తెలుగుదేశం పార్టీ మహిళా నేత బొజ్జల రిషిత రెడ్డి**



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలోబొజ్జల రిషితా రెడ్డితో పాటు ముఖ్య అతిధిగా బొజ్జల సుధీర్ రెడ్డి మామ జంగాలపల్లి తులసిరామి రెడ్డి పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మండలం మద్దిలేడు, జింగిలిపళ్లెం, జింగిలిపళ్లెం యస్ సి కాలనీ గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి మద్దిలేడు, జింగిలిపళ్లెం, జింగిలిపళ్లెం యస్ సి కాలనీ గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బత్తిరెడ్డి,యూనిట్ ఇంచార్జి బత్తయ్య,రవీంద్ర రెడ్డి,జగదీశ్ రెడ్డి, శుభాషిణి, రామచంద్రయ్య,మాజీ సర్పంచ్ ధనపల్ రెడ్డి, బత్తయ్య, వెంకటముని, రఘురామి రెడ్డి, పెంచల రెడ్డి,రాజయ్య, వెంకటేష్, ఈశ్వర్, గురవయ్య, యచేంద్ర, రాధాకృష్ణయ్య, సోమశేఖర్ యాదవ్, జంగం గురవయ్య,మునిరజ, మునయ్య, కేశవులు, శ్రీనివాసులు, రమణయ్య, మనోహర్ రెడ్డి, వెంకటసుబ్రహ్మణ్యం,చిన్నబాటయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వ గురువుగా భారత్ రూపాంతరం చెందడానికి మోదీ సారథ్యం అవసరం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని తెలంగాణ బీజేపీ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వవచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మోదీ సారథ్యంలో ఆత్మనిర్భంధన్ భారత్ దిశగా మరో సారి బీజేపీ విజయం సాధించాలన్నారు. విశ్వ గురువుగా భరత్ మారాలంటే మోదీతోనే సారథ్యంలోనే సాధ్యమని అభిప్రాయపడ్డారు. తమిళనాడు డీఎంకే పాలనలో సనాతన ధర్మంపై దాడి జరుగుతుందన్నారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యపై దేశమంతా ధ్వజమెత్తిందని గుర్తు చేశారు.500 ఏళ్ళ అనంతరం అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠాపన జరగటం శుభప్రదమన్నారు.కేవలం భారత్ లోనే కొందరు హైందవాన్ని వక్రబుద్ధితో చూసి ఓట్లుగా మలుచుకొని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రపంచం హైదవాన్ని ఆహ్వానిస్తుందన్నారు. ఎల్కే అద్వానీకి భారత రత్న ఇవ్వడం చాలా సంతోషమని తెలిపారు.వెలుగులోకి రానీవారిని వెలుగులోకి తెచ్చి వారికి అత్యుత్తమ పురస్కారాని మోదీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. అన్ని రాష్ట్రాలు బాగుండాలని కోరుకున్నాననారు.రాష్ట్రంలో జనసేనతో పొత్తులో ఉన్నామని తెలిపిన ఆయన కలిసి వచ్చే వారితో ప్రయాణం సాగిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. భారత దేశానికి ఓ సేవకునిగా నరేంద్ర మోదీ పనిచేస్తున్నారన్నారు. తమిళనాడులో సైతం బీజేపీకి బలం పెరిగిందన్నారు.

# స్పందనను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** డయల్ యువర్ కమిషనర్, స్పందనను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుండి 11 వరకు డయల్ యువర్ కమీషనర్ 0877-2227208 నంబరుకు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలు తెలియజేయవచ్చుని సూచించారు. అలాగే 11 నుంచి 12 గంట వరకు జరిగే స్పందనలో ప్రజలు నేరుగా వచ్చి తమ పిర్యాదులు, అర్జీలు అందించవచ్చుని తెలిపారు. ఈ స్పందనలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తారని, కావున స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.



# రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తప్పవు : కమిషనర్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో కాలువల్లో, రోడ్లపై చెత్త వేస్తే తగిన చర్యలు తప్పవని కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాలను పరిశీలించి జరిమానా విధించారు. 18,19,20 వార్డుల్లో మస్టర్ పాయింట్లను, సీతమ్మ రోడ్డు, మహిళా యూనివర్సిటీ రోడ్డు, ఎస్వీ నగర్ రోడ్డు, ప్రకాశం రోడ్డు, గాంధీ రోడ్డులను పరిశీలించారు. బండ్లను కడిగి రోడ్డుపైకి ఆ నీటిని వదులుతున్న ఒక షాప్ వారికి జరిమానా విదించమని అధికారులను ఆదేశించారు. టీ షాపు వద్ద టీ కప్పులను బైట పారేసి వుండడంతో వారికి, ఒక కిరాణ షాపు వద్ద చెత్త వేసి వుండడంతో వారికి, పూల మార్కెట్ వద్ద ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తుండడాన్ని గమనించి వారికి కూడా జరిమానాలు విధించారు. పలు ప్రాంతాలలో కాలువలు శుభ్రం చేయాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. అనధికారంగా కార్పొరేషన్ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. అనంతరం తూకివాకం వద్ద ఉన్న ప్లాంట్లను సందర్శించి, ప్లాంట్లు పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని, కాలువల్లో, రోడ్లపై చెత్త వేయరాదని, మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి తడి పొడి చెత్తలను వేరువేరుగా అందించి నగర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

# ఆహార నియమాలతో క్యాన్సర్ దూరం

**- హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ**



**చంద్రగిరి, మెజర్‌న్యూస్:** పేలవమైన ఆహారం మరియు నిశ్చల జీవనశైలి క్యాన్సర్‌ను అభివృద్ధి చేసే మీ ప్రమాదాన్ని పెంచుతుందని, అదేవిధంగా గంజాయి పొగాకు వాడకం వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించవని ఎస్వీ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి విజయ్ కుమార్ సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికళ మాట్లాడుతూ వైద్యం కోసం వెళ్లకుండా రాకుండా జాగ్రత్తలు తీసుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. క్యాన్సర్ ను తొలి దశ లేని గుర్తించి కాన్సన్ విజయవంతంగా ఎదుర్కోవాలని ఆమె పిలుపునిచ్చారు .క్యాన్సర్ అంటే శరీరములో కొన్ని కణాలు అదుపు లేకుండా పెరిగిపోతూ ఇతర భాగాలకు వ్యాపించే పరిస్థితి వస్తుందని చెప్పారు భాగాలు అన్నిటికి వ్యాపించే వరకు బయటికి ఏ లక్షణాలు కనబడకపోవచ్చునని తెలిపారు. ముందుగా కొన్ని పరీక్షల ద్వారా క్యాన్సిల్ ని గుర్తించగలమని చెప్పారు. నోటి పుండ్ల ద్వారా,, ఆహారం తీసుకోవడం కష్టం లేదా మింగడం కష్టంగా ఉన్నప్పుడు, మూత్రమల విసర్జనలు మార్పులు రక్తస్రావం జరిగినప్పుడు వైద్యులను సంప్రదించి కాన్సర్ టెస్ట్ చేయించుకోవాలని ఆమె తెలిపారు. వృక్షోజాలలో గడ్డలు ఏర్పాటు, చను మనలనుండి రక్తం ఒంటి లక్షణాలున్న వారు తప్పనిసరిగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకొని మొదటి దశలోనే క్యాన్సర్ నివారించవచ్చునని ఆమె విపులంగా తెలిపారు. సమతుల్య ఆహారం మన శరీరాన్ని పోషించగలదు, మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుందని ఆమె వివరించారు. క్యాన్సర్‌కు వ్యతిరేకంగా రక్షిత ప్రభావాన్ని కలిగి ఉండే అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్‌లతో మన శరీరానికి తీసుకోవాలని కోరారు. పోషకాహారం పూర్తి రక్షణకు హామీ ఇవ్వదని, కానీ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది ఖచ్చితంగా సహాయపడుతుందని డాక్టర్ శశికళ చెప్పారు. జనరల్ సర్జరీ డిపార్ట్మెంట్ డాక్టర్ రోజా రమణి, డాక్టర్ స్వప్న గైనకాలజిస్ట్ , డాక్టర్ సునీత డెంటిస్ట వచ్చిన రోగులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.హెడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కొన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్ హెచ్ ఆర్ యు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మధుసూదన్ రావు డాక్టర్ వసీం అక్రమ్ డాక్టర్ రేవతి ఆర్ హెచ్ టి సి సిబ్బంది ఎంఆర్హెచ్ ఆర్ యూ సిబ్బంది, సీనియర్ డాక్టర్లు ,హౌస్ సర్జన్లు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయునికి సన్మానం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పెన్నలపాడు ప్రాథమిక పాఠశాలలో పదేళ్ళు విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై దిగువ సాంబయ్య పాళెం పాఠశాలకి బదిలీపై వెళ్ళిన కయ్యూరు బాలసుబ్రమణ్యంను ఆదివారం పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులు ఉన్నతికి ఎనలేని కృషి చేశారని బాలుని కొనియాడారు.అనంతరం శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.ఇన్నేళ్ళు తనకి ఆదరాభిమానాలు చూపించిన గ్రామస్థులకు, ఉపాధ్యాయులకు బాల సుబ్రమణ్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దినకర్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేపు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో కంటి వైద్య శిబిరం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో ఫిబ్రవరి 5వ తేదీ( రేపు) ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు కంటి వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. చెన్నై శంకర్ నేత్రాలయ వైద్యులు శిబిరంలో పాల్గొని కంటి రోగులను పరీక్షించి ఉచితంగా వైద్య చికిత్స చేస్తారన్నారు.కంటి శుక్లాలకు సంబంధించిన వ్యాధులను గుర్తించిన వారికి ఉచితంగా చెన్నై శంకర్ నేత్రాలయ ఆసుపత్రి తరలించి కంటి పొరలను తొలగించడం జరుగుతుందన్నారు.ఈ సదవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా గోవర్ధన్ రెడ్డి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఆర్ కె వి బి పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పనిచేస్తున్న గోవర్ధన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించడంతో కార్వేటినగరం మండల అధ్యక్షుడు దినకరప్రసాద్ ఆధ్వర్యంలో పుష్కర్ని వద్ద జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం కట్టుబాట్లకు కట్టుబడి ఉంటారని తెలిపారు అనంతరం తన పదవికి కృషి చేసిన జిల్లా రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గౌతం, స్టేట్ కిసాన్ సెల్ అధికార ప్రతినిధి బండ్ల సుబ్బరాయులు, జిల్లా సెక్రటరీ నాదముని ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం నారాయణస్వామిని ఓడిస్తాం

**- వైసిపి దళిత నాయకుడు దేవరాజులు**



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి దళిత నాయకుడు దేవరాజులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే తప్పకుండా ఓడిస్తామని వైసిపి దళిత నాయకుడు దేవరాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవరాజు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి దళిత నాయకుడిగా ఉండి నియోజకవర్గంలో ఏ ఒక్క దళితునికి ఉపయోగపడలేదని, తన సొంత లాభం కోసం వెంపర్లాడడమే కానీ నియోజకవర్గ అభివృద్ధికి ఏనాడు కృషి చేయలేదని అగ్రవర్ణాలకు ఊడిగం చేస్తూ సొంత కులం ఉనికి చెందిన వారిని చిన్న చూపు చూశారని, గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నారాయణస్వామికి దళితులందరూ వ్యతిరేకంగా ఉన్నారని, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా 2024 సార్వత్రిక ఎన్నికలలో నారాయణస్వామికి అవకాశం కల్పిస్తే తప్పకుండా ఓటమి చవి చూడాల్సి ఉంటుందని అన్నారు.

## హాస్టల్ నిర్మాణంతో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేదు : టీటీడీ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వి హై స్కూల్ క్రీడా మైదానంలో హాస్టల్ భవనాల నిర్మాణం వలన విద్యార్థులు, ఉద్యోగులు, స్థానికులు క్రీడలు ఆడటానికి ఎలాంటి ఇబ్బంది లేదని ఆదివారం టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఎస్వి నాదస్వరం పాఠశాల, సంగీత నృత్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బాలుర విద్యార్థులకు మరింత మెరుగైన వసతి కల్పించాలని టీటీడీ రూ. 11 కోట్లతో రెండు హాస్టల్ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో నిర్మిస్తున్న రెండు భవనాలు నాలుగు అంతస్తులతో దాదాపు 700 మంది విద్యార్థులకు అత్యాధునిక వసతులతో వసతి కల్పించనున్నారు. తద్వారా విద్యార్థులు తమ అభ్యసిస్తున్న కళలపై ఏకాగ్రత నిలిపి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. ఎస్వి హై స్కూల్ క్రీడా మైదానం మొత్తం విస్తీర్ణం 7.50 ఎకరాలు. ఇందులో బాలుర హాస్టల్ భవనాలకు 0.30 ఎకరాలు మాత్రమే టీటీడీ వినియోగిస్తోంది. మిగిలిన 7.20 ఎకరాలు యథావిధిగా విద్యార్థులు, ఉద్యోగులు, స్థానికులు క్రీడలు ఆడేందుకు వినియోగించుకుంటారు. కాగా, వాస్తవాలు ఇలా ఉండగా కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా, కొన్ని మీడియా సంస్థలు టీటీడీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, సంస్థ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, భక్తుల మనోభావాలు దెబ్బతినేలా అవాస్తవలను ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదు. కావున భక్తులు వాస్తవాలను గమనించాలని టిటిడి కోరింది.

## జగనన్న ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించుకోండి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పిణీ చేసిన జగనన్న లేఔట్లలో ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని పచ్చికాపలం డిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. లబ్ధిదారులు పచ్చికాపలం సచివాలయమునకు వచ్చి తమకు మంజూరు చేసిన పట్టాలను తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని ఆయన కోరారు.

## కార్మికుల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట



**కుప్పం, మేజర్‌న్యూస్:** కార్మికుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని రానున్న ఎన్నికల్లో కార్మికులు టిడిపికి అండగా ఉండాలని టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం పేర్కొన్నారు. కార్మిక చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం కుప్పం పట్టణంలోని పూల మార్కెట్, ప్రైవేటు బస్టాండ్ ఆవరణంలో జన చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, టిడిపి అధికారంలోకి వస్తే కార్మికుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

## జన సంద్రంగా బోయకొండ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ నందు నేడు భక్తులతో కిటకిలాడింది. శూన్యమాసం అనంతరం మొదటి ఆదివారము కాబట్టి ఆంధ్రప్రదేశ్ నుండే కాకుండా కర్ణాటక,తమిళనాడు నుండి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థం వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులతో క్యూలైన్లు అన్నీ పూర్తిగా నిండిపోయాయి. భక్తులకు అన్నీ సౌకర్యాలు పాలక మండలి చైర్మన్ నాగరాజ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి దగ్గరుండి చూడటం జరిగింది.



# కౌలు రైతు బరోసా ఎవరికి ఇచ్చారు!

**- జనసేన పార్టీ ఇంచార్జి కోట వినుత చంద్రబాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన విజయ యాత్ర 53 వరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య ఆధ్వర్యంలో ముచ్చుఓలు పంచాయతీలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజ కవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత నిర్వహించారు. ముందుగా క్రేన్ ద్వారా బారీ గజమాలతో పూల వర్షంతో బాణాసంచాతో స్వాగ



తం పలికారు. పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. 9రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో కౌలు రైతులు చితికి పోతున్నారు, చనిపోయిన కౌలు రైతుకు ఎలాంటి సహకారం అందలేదని రైతులు తెలిపారు, పండించిన పంటకు గిట్టబాటు ధరలు లేక ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులను పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తప్పకుండా ఆదుకుంటామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, నాయకులు కవిత, వెంకట సుబ్బయ్య, భరత్ కుమార్, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, ప్రజలు, పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## దేవాంగ ఆత్మ గౌరవ సభకు జిల్లా దేవాంగులు మద్దతు

**- మూడు ఎమ్మెల్యే, ఎంపీ సీటు దేవాంగులకు కేటాయించాలి**
**- రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మన్నె ముద్దు శ్రీనివాసులు**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం అధికంగా ఉన్న స్థానాలలో దేవాంగ కులస్తుల అభ్యర్థులకు కేటాయించి వారికి పోటీ చేసే అవకాశం కల్పించాలని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మన్నె ముద్దు శ్రీనివాసులు ప్రధాన రాజకీయ పార్టీలను కోరారు. మంగళగిరిలో దీనిపై ఆదివారం జరిగిన దేవాంగ ఆత్మగౌరవ సభకు స్థానిక దేవాంగ సంక్షేమ సంఘం నేతలు పలువురు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సత్యవేడు ప్రెస్ క్లబ్లో స్థానిక దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి యారాశి మురళీ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మన్నె ముద్దు శ్రీనివాసులు, మాట్లాడుతూ రాష్ట్రంలో చీరాల,రాజమండ్రి రూరల్, హిందూపురం (ఎంపీ), పుట్టపర్తి వంటి అసెంబ్లీ నియోజకవర్గాల్లో దేవాంగ సామాజిక వర్గం అధికంగా ఉందన్నారు. ఇందులో భాగంగానే గతంలో కూడా సామాజిక వర్గానికి సంబంధించి రాజమండ్రి రూరల్లో చందన రమేషు,చీరాలలో దివంగత చంద్రమౌళి,పుట్టపర్తిలో నిమ్మల క్రిష్టప్ప తదితరులు ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇదే తరహాలో హిందూపురం ఎంపీ స్థానాన్ని కూడా దేవాంగ కులస్తులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు దేవాంగ సామాజిక వర్గం అధిక ప్రాబల్యం ఉన్న అసెంబ్లీ స్థానాల్లో దేవాంగ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే విజయ దుందుభి మోగిస్తామన్నారు.




సత్యవేడు దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బండారు మోహన్ బాబు మాట్లాడుతూ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ అయితే ఇటు అసెంబ్లీ, అటు ఎంపీ స్థానాలు సంబంధించి దేవంగా కులస్తులను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తుందో ఆ పార్టీకి తమ జాతి మద్దతు తప్పనిసరిగా ఉంటుందన్నారు. అందువల్ల దేవాంగ కులస్తుల ఓటింగ్ శాతం అధికంగా ఉన్న అసెంబ్లీ స్థానాలను దేవాంగ కులస్తుల అభ్యర్థులకే కేటాయించడానికి అన్ని రాజకీయ పక్షాలు చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే మంగళగిరిలో నిర్వహిస్తున్న దేవాంగ కులస్తుల ఆత్మగౌరవ సభకు పూర్తి మద్దతు పలుకుతున్నామన్నారు. అంతకుమునుపు దేవాంగ ఆత్మగౌరవ సభకు సంబంధించి గోడ పత్రికలను సంఘం నేతలు ప్రదర్శించారు. ఈ సమావేశానికి రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుడు యారాశి మురళీకృష్ణ, స్థానిక దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మన్నే గణపతి, ఆర్గనైజర్ సెక్రెటరీ మన్నే ఉదయ్ కుమార్, ఉమ్మిట బాలగుర్రప్ప,జక్కల శివానందం, మన్నె దొరబాబు,ఉమ్మిటి సుబ్రహ్మణ్యం,దేవాంగ సంఘం మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తిత్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల సంబరాలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మాజీ ఉప ప్రధాని, బిజెపి ముఖ్య నాయకులు ఎల్ కె అద్వానికి దేశ అత్యున్నత భారతరత్న పురస్కారన్ని కేంద్రం ప్రకటించింది. అద్వానీకి భారతరత్న పురస్కారం లభించడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం తిరుపతిలో వేడుక బిజెపి నాయకులు చేసుకుని స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి వ్యవస్థాపకలో ఒకరైన ఎల్ కె అద్వానీ తన చిన్ననాటి నుంచి ఆర్ఎస్ఎస్ సభ్యుడిగా దేశంలో హిందూ మత పరిరక్షణకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. అటు తర్వాత రాజకీయాల్లోకి వచ్చి సాధారణ కార్యకర్త నుంచి దేశ ఉప ప్రధాని వరకు ఎదిగి బిజెపి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన కలలు కన్న అయోధ్యలో రామ మందిరం నిర్మాణాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, బిజెపి రాయలసీమ అభివృద్ధి కమిటీ కో కన్వీనర్ డాక్టర్ శ్రీహరి రావు, అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు పాటిబండ మురళి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, విజయ్ కుమార్, జయంత్ కుమార్, ముని కృష్ణయ్య పాల్గొన్నారు.

## విహెచ్పి మండల కమిటీ అధ్యక్షులుగా తపస్సు మురళి రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** విశ్వహిందూ పరిషత్ చంద్రగిరి మండల కమిటీ అధ్యక్షులుగా తొండవాడకు చెందిన తపస్సు మురళి రెడ్డి నియమించారు. చంద్రగిరిలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో చంద్రగిరి పాకాల చిన్నకోటి బిల్లు మండల కమిటీలను నియమించారు. జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ భరణి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ సమావేశానికి ప్రాంత సేవా ప్రముఖ్ డాక్టర్ రామ్మూర్తి ముఖ్య అతిథిగా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ హిందూ సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. విశ్వ హిందూ పరిస్థితులు నూతనంగా బాధ్యతలు తీసుకున్న వారు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ఎందుకు మాత్రమే మనకు వద్దు అని పరమతలపై మమకారం వద్దని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సహ కార్యదర్శి రమాదేవి , జిల్లా ఉపాధ్యక్షులు పట్టాభిరెడ్డి, చంద్రగిరి ప్రఖండ అధ్యక్షులు జగదీష్, కార్యదర్శి జయ చంద్ర, ఉపాధ్యక్షురాలు విశాల లక్ష్మి, చంద్రగిరి ఖండ మండల కమిటీ ఉపఖండ, బజరంగ్దళ్ కమిటీలు సభ్యులు పాల్గొన్నారు.



# హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు...

# పీఠాధిపతులు ఏకం కావాలి

## - ధార్మిక సదస్సులో రెండో రోజు స్వామీజీల అనుగ్రహ భాషణం



**తిరుమల, మేజర్‌న్యూస్:** హిందూ సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు దేశంలోని పీఠాధిపతులు, మఠాధిపతులు ఏకం కావాలని, అందుకోసం టీటీడీ ముందు వరుసలో ఉం టుందని స్వామీజీలు అనుగ్రహ భాషణం చే శారు. తిరుమల ఆస్థాన మండపంలో జరుగు తున్న ధార్మిక సదస్సులో రెండో రోజైన ఆది వారం ఉదయం 17 మంది స్వామీజీలు పాల్గొన్నారు.

**వెదురుపాక స్వామీజీ, విజయదుర్గ పీఠం..**
కరుణాకరరెడ్డిగతంలో ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ధార్మిక సదస్సు నిర్వహించారు. అప్పుడు మేము ఇచ్చిన సలహాలు, సూచనలు అమలు చే శారు. శ్రీవారి ఆలయ అభివృద్ధికి ఈవో ధర్మా రెడ్డి ఎనలేని కృషి చేశారు. ఐదు సంవత్సరా ల్లో తిరుమలలో సామాన్య భక్తులుకు ఎన్నో సౌకర్యాలను కల్పించారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చే దిశగా ఈవో దృష్టి సారిం చడం మంచి పరిణామం. భవిష్యత్తులో కూ డా ఇదే తరహాలో టీటీడీ సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి. శ్రీ సుజయనిధి తీర్థ స్వా మి, శ్రీపాదరాజ మఠం, ముళ్ భాగల్: ఈ కార్యక్రమాన్ని చేస్తున్న టీటీడీ ధర్మకర్తల మం డలి ఛైర్మన్, ఈవో ఇతర అధికారులకు అభి నందనలు. తిరుమల తిరుపతి దేవస్థానం భా రతదేశంలో ప్రత్యేకమైన స్థానంలో ఉంది. సనాతన ధర్మంలో ప్రతి ఒక్క పీఠాధిపతిని భా గస్వామిని చేయాలి. దేశంలోని ప్రతి ఇంటికీ సనాతన హిందూ ధర్మం, ఆచారాలు, సంప్ర దాయాల గురించి తెలియపరచడానికి కృషి చేయాలి.

**శ్రీ ముకుందానంద మహరాజ్**
**- జ్యోతిర్ మఠం, ఉత్తరాఖండ్**
సనాతన ధర్మం అంటే కేవలం మనుషులు మాత్రమే కాక పశుపక్షాదులు, వృక్షాలు, జంతువులు సమస్తం సుభిక్షంగా ఉండడం. ఆధు నిక విద్యలో మన సనాతన హిందూ ధర్మం, సంస్కృతి సంప్రదాయాల గురించి అందరికీ తెలియపరచాలి. గోమాతను విశ్వమాతగా ప్రకటించాలి.

**శ్రీ మన్నార్ గుడి శాంతాలంకార షెన్ భాగమన్నార్ జీయర్ స్వామి**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జరుగు తున్న మత మార్పిడులను నివారించడానికి టీటీడీ కృషి చేయాలి. ప్రపంచవ్యాప్తంగా హిం దూ ధర్మ ప్రచారం, గోసంరక్షణ కోసం టీటీడీ పని చేయాలి. వైద్య, విద్యా సంస్థల్ని మరింత విస్తృతం చేయాలి. శ్రీ అనుపమానంద మహా రాజ్, రామకృష్ణ సేవా సమితి, కడప: ధార్మిక సదస్సులో వ్యక్తమవుతున్న అభిప్రాయాలను, సూచనలు, సలహాలను ఆమోదించి, అమలు పరుస్తామని శ్రీ భూమన కరుణాకరరెడ్డి ప్రక టించడం సంతోషకరం. భవిష్యత్ తరాలకు ధర్మాన్ని అందిచడానికి మరిన్ని మెరుగైన ప్రయత్నాలు చేపట్టాలి. ధర్మాచరణ పట్ల యు వతకు ఆసక్తిని పెంపొదించాలి. సంస్కృత భాషను ప్రోత్సహించాలి. దీనివల్ల భాషతో పా టు సంస్కారం కూడా యువతకు అలవడు తుంది.

**శ్రీ కమలానంద భారతీస్వామి, భువనేశ్వరి పీఠం, గన్నవరం, విజయవాడ**
ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు ఆ భగ వంతుడు ఇచ్చిన వరం టీటీడీ. హిందూ ధర్మ ప్రచారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ హిందూ ధర్మప్రచార పరిషత్ ను ఏర్పాటు చేసింది. ధర్మ ప్రచార పరిషత్ ఇంటింటికీ కరపత్రాన్ని పట్టుకుని వెళ్లి ప్రచారం నిర్వ హిస్తోంది. అప్పట్లో శ్రీ భూమన కరుణాకర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత గోవిం దం గొప్ప కార్యక్రమం. అప్పట్లో ఉమ్మడి కడప జిల్లాలో కూడా దళితులు చక్కగా కార్య క్రమాన్ని స్వాగతించి నిర్వహించుకున్నారు.

**శ్రీ సౌందరరాజన్ రంగరాజన్**
**చిలుకూరు బాలాజీ ఆలయం, హైదరాబాద్**
ధర్మాన్ని రక్షించి భావితరాలకు అందించడానికి సదస్సు ఏర్పాటు చేశారు. ఉన్న ఆలయా ల్లో ధర్మరక్షణ కోసం అర్చకుల్ని భాగస్వా ములను చేయాలి. అట్టడుగు వర్గాల వారికి సరైన వివరణ ఇవ్వాల్సి ఉంది. ఒంటిమిట్ట రామాలయంలో మాల హరిదాసు స్థల పురా ణం ఉంది. అక్కడ ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించి అట్టడుగువర్గాలకు ప్రాధాన్యత ఇవ్వా లి. దాస సాహిత్య ప్రాజెక్ట్, అన్నమాచార్య ప్రాజెక్టుల ద్వారా నామసంకీర్తన, భజన కార్యక్రమాలు విస్తృతం చేయాలి. పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాలు చేప ట్టాలి. బుర్రకథలు, ఒగ్గు కథలను ప్రోత్సహిం చాలి. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఉత్సాల పండుగలో టీటీడీ చొరవ తీసుకుని భాగస్వా మ్యం కావాలి.

**శ్రీ విద్యావల్లభతీర్థ స్వామి**
**కన్నూర్ మఠం, ఉడుపి**
భారతదేశంలో ఉన్న సాధు సంతులను టీటీ డీ ఒక చోట చేర్చి ఇలాంటి మహత్ కార్యాన్ని చేపట్టింది. మన సనాతన సంప్రదాయాన్ని నిలిపేందుకు మరిన్ని కార్యక్రమాలు చేయాలి. పిల్లల్లో నైతికత పెంచే కార్యక్రమాలు సంతోష కరం. గుడికో గోమాత కార్యక్రమం విజయ వంతం కావడం ఆనందం. దాస సాహిత్యం ఉన్నత స్థాయిలో ప్రచారం కావడానికి టీటీడీ కృషి విశేషం. వేద అధ్యయనం చేస్తున్న విద్యార్థులకు మరింతగా ఆర్థిక సహాయం చేయాలి. టీటీడీ ఛైర్మన్, కార్యనిర్వహణాధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు. శ్రీ రేవతి రమణ దాస్, అంతర్జాతీయ ఉపాధ్యక్షులు, ఇస్కాన్ : శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) కార్యక్రమాలు చాలా బాగున్నాయి. టీటీడీ ఈవో ధర్మా రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వల్ల శ్రీ రామా యణ, భాగవతం సహా పలు కార్యక్రమాలు ఎస్వీబీసీలో ప్రసారం అవుతున్నాయి. దేశవ్యా ప్తంగా గోశాలలు ఏర్పాటు చేయాలి. టీటీడీ ఛైర్మన్, ఈవో మంచి ధార్మిక కార్యక్రమాలు చేస్తున్నారు. తిరుమల తరహాలో తిరుపతి ఇతర ప్రాంతాల్లో గోవింద నామస్మరణ జర గాలి.



**శ్రీ విద్యా విజయతీర్థ స్వామి, బెంగళూరు**
దాస సాహిత్యం ప్రచారం బాగా జరుగుతోంది. టీటీడీ 27 ప్రాజెక్టుల ద్వారా అనేక హిందూ ధర్మ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ధార్మిక, సాంస్కృతిక, విద్య, వైద్య సేవాకార్యక్రమాలు నిర్వహించడం సంతోషం. ఇప్పటి పరిస్థితుల్లో లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేసుకోలేని స్థితిలో ఉన్న వారికి వైద్యం అందిస్తున్న టీటీడీకి ప్రత్యేక కృతజ్ఞతలు. సాహిత్యం, శిల్ప కళా శాస్త్రం, సంగీత శాస్త్రం అన్నింటిలో ప్రత్యేక కృషి చేస్తోంది. టీటీడీ ఛైర్మన్, కార్య నిర్వహణాధికారి రూపంలో ఆ భగవంతుడు ఈ కార్యక్రమాలు చేయిస్తున్నారు. టీటీడీ వేద పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సప్తగిరి మాసపత్రికను పలు భాషల్లో ప్రచురిస్తున్నారు. ఇలాంటి పలు కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరుతున్నాం. శ్రీ వాసుదేవానందగిరి స్వామీజీ, పెద్ద పులిపాక ఆశ్రమం, కృష్ణా జిల్లా. గోసంరక్షణ కోసం టీటీడీ చర్యలు తీసుకోవాలి. మాతృమూర్తులు, స్త్రీలను గౌరవించడం ధార్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయాలి. టీటీడీ పాలక మండలిలో ధర్మాచార్యులకు కూడా అవకాశం ఇస్తే సలహాలు, సూచనలకు అవకాశం ఉంటుంది.







# తెలుగుదేశం పార్టీని స్థాపించింది బీసీల కోసం

**- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించింది బిసిల కోసమని చిత్తూరు జిల్లా టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. ఆదివారం "జయహో బిసి" కార్యక్రమం తిరుపతి రూరల్ మండలం, తనపల్లి దగ్గర గల రామానాయుడు కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులివర్తి నాని మాట్లాడుతూ అప్పుడు, ఇప్పుడు బిసిలు అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీదే దక్కిందన్నారు. బిసిల రక్షణ కోసం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకువస్తున్నారని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంలో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబు సిఎం అయిన తర్వాత రేణిగుంటలో ఫ్యాక్టరీలు స్థాపిస్తారని అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. చంద్రగిరిలో టీడీపీ కార్యకర్తల ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్స్, ఫ్లెక్సీలు ఎమ్మెల్యే తొలగించారు. ఇప్పుడు ఒంగోలులో చెవిరెడ్డి బ్యానర్లు తగలబెట్టిరు. ఇదంతా కర్మ సిద్ధాంత పలితమన్నారు. రెండు సార్లు మోసం చేసి గెలిచాడని మూడోసారి కర్మ సిద్ధాంతం ప్రకారం ఓటమి తప్పదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎర్రచందనం, ఇసుక, భూ ఆక్రమణలు, మఠం భూములు అన్యాక్రాంతం చేయడం, బిల్డర్స్, కాంట్రాక్టర్స్ ను బెదిరించి సంపాదిస్తున్నారని ఆరోపించారు. తుడా నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా సిమెంట్ బల్లలు వేశారని అందులో భారీ అవినీతికి పాల్పడారన్నారు. అక్రమ సంపాదనతో వైజాగ్, హైదరాబాద్, అమరావతిలో భూములు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం భద్రతపై సమీక్ష

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**


దేవస్థానం భద్రతపై సమీక్ష నిర్వహిస్తున్న దేవస్థానం ఛైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక భద్రతకు సంబంధించి భద్రతా సిబ్బంది, ఆలయ అధికారులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆలయంలో భద్రతా విధులు నిర్వహించే దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె ఎస్ రామారావు ఎస్.టి.ఎఫ్, హెూంగార్డ్స్, సెక్యూరిటీసీ సిబ్బంది, ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, దేవస్థానం అధికారులుతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమావేశమై భద్రత లోపాలు పై సమగ్రంగా చర్చించారు. భద్రత విధుల్లో ఉన్నవారి ఇబ్బందులు సలహాలు స్వీకరించారు. ఇంజనీరింగ్ శాఖ సూచనలు పరిగణలోకి తీసుకున్నారు. ఆలయంలో మూడంచెల భద్రతా వ్యవస్థతో అనునిత్యం పరివేక్షణ చర్యలుకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆదేశించారు. దీనికోసం ఆలయ పై భాగంలో నిరంతర గస్తీ కి ఫ్లడ్ లైట్ల ఏర్పాటు కు ఆదేశించారు. ఆలయం నాలుగు గోపురాల్లో వాచ్ టవర్స్ ఏర్పాటు చేసి తగిన సిబ్బంది నియమించి 24 గంటలు పర్యవేక్షణ ఉండే విధంగా ఆదేశించారు. భద్రతా సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ కోసం మరో 30 వాకీటాకీలు వెంటనే అందించాలని ఆదేశించారు. మూడో గేటు శివయ్య గోపురం వద్ద ఉపయోగంలో లేని షాపులు తొలగించే విధంగా ఆదేశించారు. సుపద మండపం తూర్పు గోడ వైపు ఫెన్సింగ్ ఏర్పాటుకు ఆదేశించారు. శివయ్య గోపురం నుంచి బిచ్చల గాలిగోపురం వరకు పెన్సింగ్ ఏర్పాటు కు ఆదేశించారు. ఆలయ శిఖర భాగంలో రాత్రివేళ ఫోకస్ లైట్లు ఏర్పాటు, ప్రకారం లోపల మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటుకు ఆదేశించారు. పహారా సమయంలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది పెంచే విధంగా ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు మాట్లాడుతూ భద్రత లోపాలను సరి చేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టే విధంగా ఆదేశించినట్లు తెలిపారు. అలాగే తిరుపతి ఎస్పీతో చర్చించి మరింత అదనపు సిబ్బంది ఆలయానికి కేటాయించే విధంగా చేస్తామని, తద్వారా ఆలయంలో పటిష్టమైన భద్రత వ్యవస్థ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, సి ఎస్ ఓ నాగ భూషణం, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ శివ కిషోర్, సెక్యూరిటీ ఇంచార్జ్ మనీ, ఎస్.టి.ఎఫ్, హెూంగార్డ్స్, సెక్యూరిటీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవారిసేవలో మఠం పీఠాధిపతులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఇలవైకుంఠంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరుని వివిధ పీఠ, మఠాధిపతులు దర్శించుకున్నారు. మంత్రాలయ పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థ స్వామీజీ, వ్యాసరాజ మఠం పీఠాధిపతి విద్యా విజయతీర్థులు, శ్రీపాదం మఠం సుజయా నిధి తీర్థులు, బద్రీనాథ్ పీఠాది, పతి బ్రహ్మచారి ముకుందం., వ్యాసరాజ ఆశ్రమం శ్రీ విద్యా పరిపూర్ణ పరిపూర్ణానం దగిరి, భువనేశ్వరి మఠాధిపతి కమలా నంద భారతిస్వామీజీ, మాతాజీ పొద్దు టూరు శివ దర్శనానంద సరస్వతిలు వేర్వేరుగా స్వామి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు పీఠాది., మఠాధిపతులను శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు. అంతకమునుపు ఆలయ మహా ద్వారం వద్ద చేరుకున్న పీఠాది, మఠాధిపతులను ఆలయ అధికారులు ఆలయ అర్చకులు ఇస్థికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

## హాజరు తక్కువతో ఫీజులు చెల్లించలేదు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఇంటర్ బోర్డు ఆదేశాలు టిటిడి యాజమాన్యం నిబంధనలకు అనుగుణంగా ఫీజులు చెల్లించవలసి ఉంటుందని, అయితే కొంతమంది విద్యార్థులు హాజరు తక్కువ కావడంతో ఫీజులు చెల్లించలేదని శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సి.భువనేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఫీజులు ఎందుకు చెల్లించలేదని పలు విద్యార్థి సంఘాలు ప్రశ్నించడంతో ఆమె వివరణ ఇచ్చారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 16 మంది, ద్వితీయ సంవత్సరంలో 8 మంది ఫీజులు చెల్లించలేకపోయారన్నారు. ఇందుకు కారణం విద్యార్థులు హాజరు కాకపోవడమే అన్నారు. కళాశాలకు రాణి విద్యార్థినుల తల్లిదండ్రులకు ప్రతిరోజు ఎప్పటికప్పుడు సమాచారం అందించామని చెప్పారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకుల ప్రమేయం లేదన్నారు. ఈ విషయాన్ని విద్యార్థి సంఘాల నాయకులు గ్రహించాలని సూచించారు. విద్యార్థినుల శ్రేయోభివృద్ధికి కళాశాల నిరంతరం శ్రమిస్తుందని, కనుక కొన్నివిద్యార్థి సంఘాలు వాస్తవాలు తెలుసుకొని కళాశాలకు ప్రిన్సిపల్ కు సహకరించి విద్యార్థుల పురోగతికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు.

## పవిత్ర చిత్ర పటానికి నివాళులర్పించిన నాయకులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఈదువారి పల్లి టిడిపి విరాభిమని చిరంజీవి కుమార్తె పవిత్రకు కర్మ క్రియలు తమ స్వగ్రామంలో నిర్వహించారు.టీడీపీ ఇన్చార్జ్ థామస్ అన్న సోదరుడు నిధి ఆయన పవిత్ర చిత్రపటానికి గారికి పువ్వుల వేస్తూ అతి చిన్న వయస్సులో మరణం చాలా బాధాకరం అన్నారు. మావంతు సాయంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో చిత్తూరు జిల్లా నూతన ఎస్పీ రాజగోపాల్ రెడ్డి



**ఐరాల మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని చిత్తూరు జిల్లా నూతన సూపర్ డెంట్ ఆఫ్ పోలీస్ అధికారి (ఎస్పీ) రాజ గోపాల్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి ,ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ సూపర్ డెంట్ వాసు చిత్తూరు వెస్ట్ సి ఐ రవి శంకర్ రెడ్డి,కాణిపాకం ఎస్ ఐ శ్రీనివాసులు అర్చకులు,వెదపండితులు, రాజగోపురం వద్ద స్వాగతం పలికారు.తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం ని ర్వహించారు. అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు చే అశ్వరచన చేసిన తరువాత వారికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ.మోహన్ రెడ్డి చేతులు సి ఐ, ఎస్ ఐ లు చేతులు మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# క్రీడామైదానాన్ని పరిరక్షించుకుందాం




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** క్రీడలకు, క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరమైన ఎస్వి క్రీడా మైదానం విచ్చినం కాకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని ఎస్వి హైస్కూల్ పూర్వ విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలలో నేతలు పిలుపునిచ్చారు. ఎస్వి హై స్కూల్ పూర్వ విద్యార్థులు పిలుపుమేరకు ఆదివారం ఎస్వి హై స్కూల్ క్రీడా మైదానం ముందు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పూర్వ విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నాకు పోలీసులు అడ్డుచెప్పడంతో క్రీడామైదానం గేటు ముందు నిలబడే ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 134 ఏళ్ళ చరిత్ర కల్గిన క్రీడా మైదానాన్ని కేవలం వసతిగృహం కోసం క్రీడా మైదానిని తొలగించడం దారుణమని, ఎంతోమంది పేద క్రీడాకారులు ఈ మైదానంలోనే క్రీడలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థితిలో ఉన్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం క్రీడల కోసం ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో కోట్ల రూపాయిలను వెచ్చించి క్రీడామైదానాలను అభివృద్ధి చేస్తుంటే, తిరుపతిలో మాత్రం యేళ్ళనాటి మైదానాన్ని వేరొక అవసరాలకోసం ఉపయోగించడం దారుణమని మండపడ్డారు. ఈ ప్రతిపాదనను విరమించుకోకపోతే అన్ని విద్యార్థి సంఘాలతో, అన్ని రాజకీయ పార్టీలు, ప్రముఖులతో ఏకమై పెద్దఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. అనంతరం క్రీడామైదానంలో నిర్మాణ పనులను పర్యవేక్షించారు. వెంటనే నిర్మాణ పనులను ఆపి యధావిధిగా క్రీడా మైదానాన్ని ఉంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వూకా విజయకుమార్, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి, పొనగంటి భాస్కర్, వరప్రసాద్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, జనసేన నాయకులు హేమ కుమార్, కొండా రాజమోహన్, కాంగ్రెస్ నారాయణస్వామి, ఆమ్ ఆద్మీ నాయకులు నగేష్, రాజేష్ పూర్వ విద్యార్థులు బై ఎన్ సేవ్ మధు, రమేష్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, తులసీరామ్ రెడ్డి, రాఘవేంద్ర, జీవన్, బాల సుబ్రహ్మణ్యం, అబ్దుల్లా, రఫీ, ఎస్వీయూ విద్యార్థి నేత శివశంకర్ నాయక్ పాల్గొన్నారు.

## మీరు ఆరంభం అంటున్నారు.. మేము అంతం చేస్తాం: ఎమ్మెల్సీ భరత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలోని ఎమ్మెల్సీ భరత్ కార్యాలయంలో ఆదివారం మఠం సర్పంచ్, ఎంపిటిసీలతో కలిసి ఎమ్మెల్సీ భరత్ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ. బయపెట్టి, ప్రలోభాలకు గురిచేసి తమ ప్రజా ప్రతినిధులను పార్టీలో చేర్చుకోవడం ఏమిటని అన్నారు. మేము ఆరంభిస్తే ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తప్ప పార్టీలో ఎవరు ఉండరని, టీడీపీ నాయకులకు చేతనైతే ప్రజల వద్దకు వెళ్లండని చూరకలు అంటించారు. కుప్పంలో వైసిపి పటిష్టంగా ఉందన్నారు.

## రాష్ట్రం దాటిన వలంటీర్ సేవలు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పుంగనూరు మండలంలోని పంచాయతీ కేంద్రమైన ఏతూరు గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి 15 రోజుల క్రితం నుంచి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఓ ప్రవైట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అదే విధంగా గుడిసెబండ పంచాయతీ గూడూరుపల్లి గ్రామానికి చెందిన ఏకాసి అనే వ్యక్తి శ్వాసకోశ వ్యాధితో తిరుపతి రుయా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అయితే వీరిద్దరూ పింఛన్ తీసుకోవడానికి అందుబాటులో లేకపోవడంతో సమయాన్ని వృధా చేస్తే ఒక నెల పింఛన్ సొమ్ము వెనక్కి వెళుతుందన్న ఉద్దేశంతో ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి సహకారంతో ఏతూరు వాలింటర్ సంతోష్ బెంగళూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న మోహన్ రెడ్డికు పింఛన్ రూ.3వేలు అందజేశారు. అలాగే గుడిసెబండ పంచాయతీ వాలింటర్ పరాస సంతోష్ కుమార్ తిరుపతిలో చికిత్స పొందుతున్న ఏకాసికు పింఛన్ డబ్బులు రూ.3వేలు అందజేశారు. ఈ విషయంపై పలువురు వాలింటర్లు సంతోష్, పరాస సంతోష్ కుమార్ లను అభినందించారు. ముడా చైర్మన్ నల్లబాల వెంకటరెడ్డి యాదవ్, జడ్పీటీసీ జ్ఞాన ప్రసన్న, నాయకులు చంద్రారెడ్డి యాదవ్, కొత్తపల్లి చెంగారెడ్డిలతోపాటు స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు, తిరుపతికు వెళ్లి పింఛన్ అందజేసిన వాలింటర్లను ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ రావు, తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకాట హరిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకమునుపు ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ రావుకు ఆలయ అధికారులు., ఆలయ అర్చకులు ఇస్థికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.




## డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,యం.పి మిథున్ రెడ్డి చొరవతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని,ఐతే ఒక చిన్న కోరిక మిగిలిపోయిందని రాజంపేట, చిత్తూరు పార్లమెంట్ నియోజక వర్గాల యూత్ ప్రెసిడెంట్ మిద్దింటి కిషోర్ రాజంపేట పార్లమెంట్ సభ్యులను కలిసి చౌడేపల్లిలో డిగ్రీ కళాశాలను గురించి వివరించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందని మిద్దింటి కిషోర్ తెలియజేశారు.



## క్యాన్సర్ పై అపోహలు-అనార్థాలుపై 'ప్యానల్ చర్చ

**తిరుపతి కార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా స్విమ్స్ శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అపోహలు, అనార్థలు" అనే అంశంపై ప్యానల్ చర్చ ఆదివారం శ్రీపద్మావతి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్. శ్రీబాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి ప్రత్యేకాధికారి డా.ఎం. జయచంద్రరెడ్డి జిల్లా వైద్యాలకు శాఖ అధికారి డా: శ్రీహరి. కమ్యూనిటీ మెడిసిన్ డా. నాగరాజు, డా.బివి. సుబ్రమణ్యం, డా.ప్రాణబంధు దాస్, డిపిఎం డా. శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. కోటిరెడ్డి, డా.నరేంద్రమెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజి కమ్యూనిటీ మెడిసిన్ వైద్యులు పాల్గొన్నారు.

# బిసిలను దగా చేసిన జగన్మోహన్ రెడ్డి

## తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి,



**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి వర్గాలకు అలివి కాని హామీలు ఇచ్చి తన మోసపూరితమైన కుట్రలతో బలహీన వర్గాల ఓట్లను గుంపగుత్తగా వేయించుకొని అధికారంలోకి వచ్చిన తరువాత బిసిలను దగా చేశాడని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధి శ్రీకాళహస్తి రూరల్ మండలం తొండమనాడు గ్రామంలో జయహో బిసి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు కామేష్ యాదవ్ మరియు బిసి విభాగం మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అత్యధికంగా ఓట్లు వేసేది, భుజాన మోసేది, మనతో కలిసి తిరిగేది మన బిసి సోదరులే అని పేర్కొన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో బిసి లకు ఒరిగిందేమీ లేదని మాయ మాటలతో బిసి ల ఓట్లు దండుకొని ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిన తరువాత బిసి లను తన్ని చెత్త బుట్టలో పడేశాడని సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ కుటుంబ పాలన జరుగుతోందని, సామాజిక న్యాయ సూత్రాలను జగన్మోహన్ రెడ్డి ఏనాడో తుంగలో తొక్కాడని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు కామేష్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బిసి జనాభా అధికంగా ఉన్న గ్రామాల పట్ల కక్ష పూరితమైన వివక్ష చూపుతూ, స్థానిక శాసనసభ్యుడు అభివృద్ధిని అటకెక్కించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కామేష్ యాదవ్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరధాచారి, రెడ్డివారి గురవారెడ్డి, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి,మండల బిసి సెల్ అధ్యక్షులు సోయిండి ఈశ్వర్ రెడ్డి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, రేణుకా దేవి, గురవయ్య, గుణ యాదవ్, యుగంధర్, చిన్న బతయ్య, చిన్న చెంగయ్య, మునంద్ర, వెంకట్ రెడ్డి, సతీష్, అంకయ్య, భాస్కర్, రామచంద్రయ్య, వినయ్ కుమార్, చెంగయ్య, రత్నం, వెంకట ముని రెడ్డి, ఈశ్వర్ కుమార్, మునంద్ర గౌడ్, నరసింహులు, నాగరాజు, సురేష్ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మునిరాజా, సభ్యులు మిన్నల్ రవి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, తెలుగు యువత రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కె.వి.ప్రతాప్, తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు కృష్ణ యాదవ్, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి చెంచయ్య నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి బత్తిరెడ్డి, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు కార్యదర్శులు యం.యస్.రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు దొరైరాజ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి టౌన్ బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు చిన్నా రెడ్డి, బీమాల భాస్కర్ ముదిరాజ్, చెన్ను రాఘవులు యాదవ్, మురళి రెడ్డి, బయ్యారెడ్డి, గాండ్ల సలహా సంఘం రాష్ట్ర సభ్యులు రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, పాపిరెడ్డి, తెలుగు మహిళా నాయకురాళ్ళు అనిత, సుజాత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ లక్ష్మీనారాయణకు రూ.20వేలు వితరణ



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** : మెకానిక్ వృత్తే కుటుంబ ఆదరణగా పని చేస్తూ జీవిస్తున్న మెకానిక్ లక్ష్మీ నారాయణ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై వికలాంగుడైన నేప థ్యంలో మెకానిక్ కుటుంబానికి టూ వీలర్స్ మీకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అవుల మునిరెడ్డి ఆదివారం రూ.20వేలు అందజేశారు. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న మెకానిక్ కుటుంబం స్థితిని గుర్తించి అసోసి యే షన్ తరపున రూ.10 వేలు, బాకరాపేట ఇన్చార్జ్ ముకుబుల్లా, సభ్యు ల తరపున మరో రూ.10వేలు మొ త్తం రూ.20 వేలు రూపాయలను అం దిజేసి చేయూతనిచ్చారు. ఈ సంద ర్భంగా మునిరెడ్డి మాట్లాడుతూ టూ వీలర్స్ మెకానిక్కు, వారి కుటుంబాన్ని ఆర్థికంగా అదుకోవడమే అసోసి యే షన్ ప్రధాన లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో మెకానిక్కు ప్రభుత్వం నుంచి అనేక ఫలాలు పొందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి జలంధర్, కోశాధికారి గౌసభాషా, సహాయ కార్యదర్శి గురువాచారి, కమిటీ ఇన్చార్జ్ సోమశేఖర్, వాసు, ధరణి పాల్గొన్నారు.

## యువ వైభవ సేవ ముత్యం

# అవార్డు స్వీకరించిన - షేక్ అబ్దుల్ రజాక్



**రేణిగుంట మేజర్ న్యూస్:** సర్.సి.వి. రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం 28వ సంవత్సర ఉగాది మహోత్సవ స్వర్ణ కంకణ అవార్డు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారము తిరుపతి వేదిక శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖులు లయన్ విజయ్ కుమార్ అధ్యక్షులు సివి రామన్ అకాడమీ, బ్రహ్మశ్రీ డాక్టర్ కృష్ణ చాముండేశ్వర మహర్షి అధ్యక్షులు శ్రీకృష్ణ సేవ సంస్థాన్, డాక్టర్ మధు వారణాసి హెూమియో వైద్య నిధి, డాక్టర్ ఆర్ శిరీష తిరుపతి మేయర్, డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం తిరుపతి ఎమ్మెల్సీ, శ్రీ పెద్దింటి భాస్కరాచార్యులు వ్యాఖ్యాన వైభవ్ రత్న, ముఖ్య అతిథితులగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమంతో మొదలుపెట్టి, నృత్య , సంగీత, వేద పద్యాలతో సభ ప్రాంగణాన్ని ఉత్తేజపరిచారు అనంతరం పలు సేవా రంగాల్లో తమకంటూ ఒక గుర్తింపును పొంది రాణిస్తున్న వారికి ప్రత్యేక బిరుదులను ఏర్పరిచి వారికి అవార్డులను ప్రదానం చేశారు. రేణిగుంట ఎంఎ జబ్బార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ షేక్ ఫరీద్ బాబా, సతీమణి సేవ పురస్కార అవార్డు గ్రహీత షేక్ హసీనాబాను, బుల్లి మనవడును తాత అడుగుజాడల్లో అడుగులు వేపిస్తూ గత కొద్ది నెలలుగా సేవలలో పాల్గొంటున్న షేక్ అబ్దుల్ రజాక్, (షేక్ ఏహాన్) కు ప్రత్యేక ఆహ్వానం అందించి డాక్టర్ షేక్ ఫరీద్ బాబా కు, సేవ వైభవ భూషణ్, షేక్ హసీనా భాను కు మహిళా సేవ శిరోమణి, మొట్టమొదటి సారి అవార్డు అందుకుంటున్న ముద్దుల మనవడు అబ్దుల్ రజాక్ (షేక్ ఏహాన్)కు యువ వైభవ సేవ ముత్యం అవార్డులను అత్యంత వైభవంగా పలువురు ముఖ్య విశిష్టత అతిధుల మహారాజుల చే అందజేశారు. డాక్టర్ షేక్ ఫరీద్ బాబా మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా ఉగాది మహోత్సవ సువర్ణ కంకణ అవార్డుల సంబరాలను సర్ సివి రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం వారు కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ మహేంద్రవాడ వెంకటేశ్వరావు కార్యదర్శి వారు ప్రత్యేకంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి గొప్ప అవార్డులను అందజేయడంలో సిద్ధ మహర్షులు అవార్డులను అందజేయడంలో కూడా ఒక ప్రత్యేక దృష్టిని పెట్టి గౌరవం అందించడంలో వీరియంత గొప్ప మనసున్న వారు ఎవరూ లేరు, అతి చిన్న వయసులోనే మా మనవడితో నేను చేపిస్తున్న సేవలను గుర్తించి అత్యంత గౌరవంగా అవార్డును మా కుటుంబ సమేతంగా మాకు అందించడం గొప్ప వరముగా భావిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం

### బీసీల జాతీయ రాష్ట్ర సంఘం నేతల హెచ్చరిక



**తిరుపతి** సిటీ మేజర్ న్యూస్ : జాతీయ రాష్ట్రస్థాయిలో బీసీలకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో సముచిత న్యాయం ఇవ్వకుంటే ఏ పార్టీలకైనా తగిన బుద్ధి చెబుతామని జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్ మహిళా అధ్యక్షురాలు రాష్ట్ర ఇన్చార్జ్ వై ను సినీఆర్టిస్ట్ కరాటి కళ్యాణి బీసీ ఎంపీ బీద మస్తాన్ రావు టీటీడీ పాలక మండలిసభ్యులు నాగసత్యం పలువురుహెచ్చరించారు. ఆదివారం సాయంత్రం ఇందిరా మైదానంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలోబీసీల రాజ్యాధికార కోసం మరో స్వాతంత్రం పోరాట సింహ గర్జన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ రాష్ట్ర బీసీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారివారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగే వరకూ మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు . 75 సంవత్సరాల స్వాతంత్రం వచ్చిన ఇంత వరకు బీసీలకు రాజకీయ రంగంలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల దామాషా ప్రకారం రాజకీయ రంగంలో బీసీలకు సీట్లు ఇవ్వకపోగా రెడ్డి కమ్మ బ్రాహ్మణ జాతులే దేశాన్ని రాష్ట్రాలు పాలిస్తున్నాయని బాధపడ్డారు. ఏ పార్టీలకు మద్దతు పలకమని స్వతంత్రంగా నిలబడి రాజ్యాధికారాన్ని సాధించుకుంటామన్నారు. రాష్ట్రంలోబీసీలకు 90 అసెంబ్లీ స్థానాలు 13 ఎంపీ స్థానాలు 275 పార్లమెంటు స్థానాలను కేటాయించాలి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలనీ డిమాండ్ చేశారు. బిసి,ఎస్సీ, ఎస్టీలు కూటమిగా ఏర్పడితేనే రాజ్యాధికారం సాధించుకుంటామని తెలిపారు. బిసిలకు అట్రా సిటీ చట్టం రావాలన్నారు. బిసి సింహ గర్జన సభకు వెళ్ళొద్దు అని టిడిపి నాయకులు అనడం సరికాదని ప్రశ్నించా రు. చంద్రబాబు నాయుడు,మాల్యాద్రి మీరెవరు మా బిసి సభకు బిసిలను వెళ్ళొద్దని అనడానికిఅని హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల పై మాకు నమ్మకం లేదనీతిరుపతి టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వాళ్ళు ఎప్పుడు బిసిలుగా ఉంటారో ఎప్పుడు బలిజలుగా ఉంటారో వారికే తెలియదనీ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలుపుదిపట్ల సర్పం చ్ బడి సుధా యాదవ్, మైనారిటీ నాయకులు రఫీ,జాఫర్ ఆ వుల పా టి బుజ్జి బాబు అక్కినపల్లి లక్ష్మయ్య గుండ్లూరువెం కటరమణ సుందరయ్య నగర్ శంకర్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే ముని రా మయ్య దేశ రాష్ట్ర జిల్లా స్థాయిలో బిసి నేతలు హాజర య్యారు.

## క్యాన్సర్ ను గుర్తించేందుకు పింకు బస్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

మహిళల్లో క్యాన్సర్ గుర్తించేందుకు మొబైల్ పింకు బస్ లను సద్వినియోగం చేసుకోవాలని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్ పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి 3 కోట్ల పింకు బస్సులను స్విమ్స్ కు విరాళంగా ఇచ్చారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి ప్రాజెక్టును జిల్లా నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభ నేపథ్యంలో ఆదివారం శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల ఆవరణలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి, ఎంపీ మద్దిల గురుమూర్తి, జేఈఓ సదాభార్గవి, టీటీడీ పాలక మండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి, స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్, స్పెషల్ ఆఫీసర్ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి జయచంద్రా రెడ్డి లతో కలిసి టిటిడి చైర్మన్ భూమన జెండా ఊపి ప్రారంభించారు.